## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్ అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3
సంచిక 35
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

30 ఆగష్టు 2018, 18 జుల్ హజ్ 1439 హి.ఖ, 30 జహూర్ 1397, హి.శ,


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا لَا تُبۡطِلُوۡا صَدَقٰتِکُمۡ بِالۡمَنِّ وَالۡاَذٰی

" ఓవిశ్వాసులారా! దాంభికముతో, ఇతరులకు బాధను కలుగునట్లు నడుచుకొని మీ దానములను వ్యర్థము చేసుకొనకుడు. "

**(బఖ్రహ్ : 265)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

నమ్మకముతోనే ప్రతివాడు పరిశుభ్రుడగును, పవిత్రుడగును. దు:ఖమును సహించుశక్తి నొసంగునది నమ్మకమే. అంతేగాదు ఒక రాజును సింహాసనము నుండి దింపి సాధువుగా మార్చునది కూడ నమ్మకమే. నమ్మకము దు:ఖమును సులభతరము చేయును. నమ్మకము అల్లాహ్‌ను చూపించును. **ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

చాలా జాగ్రత్త! ఇస్లాంలో ఉపద్రవమును పుట్టించిన హదీసులు అనేకములుగా గలవు. ప్రతి వర్గము తన నమ్మకము ప్రకారము ఒక హదీసును ప్రవేశపెట్టును. కర్తవ్యముగా నిరంతరము సలుపు నమాజ్‌ను హదీసుల భిన్నత్వము వివిధ రూపములిచ్చినది. ఒక వర్గము ఆమీన్ అని గట్టిగా పలుకుతే మరొక వర్గము దానిని మెల్లగా పలుకును. ఒక వర్గము ఇమామ్ వెనుక సూరహ్ ఫాతిహాను పఠించగా, మరొక వర్గము అలా చదివినచో నమాజ్ కాదని భావించును. ఒక వర్గము వారు చేతులను చాతిపై కట్టగా, మరొక వర్గము వారు బొడ్డుపై కట్టుకుందురు. వీటన్నిటికి కారణము హదీసుల భిన్నత్వమే. " కుల్లు హిజ్ బిమ్ బిమా లదైహిం ఫరిహూన" సున్నత్ ఒకే పద్ధతిని చూపినది. కాని హదీసుల ప్రమేయము ఈ పద్ధతిని మార్చి వేసెను. పాప విముక్తి మార్గము కేవలం దృడ విశ్వాసమే.

ఓ అల్లాహ్‌ను అన్వేషించు ప్రజలారా!, చెవులు విప్పి వినుము. నమ్మకమే పాపము నుండి విముక్తి కలిగించును. నమ్మకమే మంచిని చేయఱు బలమొసంగును. నమ్మకమే అల్లాహ్ సామీప్యమును నొసంగును. నమ్మకము లేనిదే మీరు పాపమును వీడగలరా? నమ్మకము లేనిదే మీరు తృప్తి పొందగలరా? నమ్మకము లేనిదే మీరు నిజమైన మార్పును పుట్టించగలరా? నమ్మకము లేనిదే మీరు సత్యానందమును పొందగలరా? మీలో పాపమును దూరం చేయు పరిహారము గాని, దండుగా గాని ఏదేని ఆకాశము క్రింద గలదా? ఏసుక్రీస్తు రక్తము పాపము నుండి విముక్తి కలిగించగలదా? ఓ క్రైస్తవులారా! భూమి పగిలి తునాతునకలగునట్లు బూటకములాడకుము. ఏసు స్వయముగా తన విముక్తికై నమ్మకముపై ఆధారపడి ఉండెను. మేము ఏసు రక్తము వలన పాపము నుండి విముక్తి పొందితిమనుచు జనులను మోసగించు క్రైస్తవులపై విచారము. నిజమునకు వారు అరికాలు నుండి తల వరకు పాపము నందు మునిగి ఉన్నారు. వారి దేవుడోవరో వారెరుగరు. వారి జీవితము అశ్రద్ధ పూరితము. సారాయి మత్తు వారి మెదడు నందు గలదు. పరిశుద్ధమైన, ఆకాశము నుండి దిగు మత్తును వారెరుగరు. అల్లాహ్‌తో గడుపు జీవితము, పరిశుద్ధ జీవిత ప్రతిఫలము నుండి వారు దూరమున్న వారు. నమ్మకము లేనిదే మీరు అంధాకారము నుండి బయటపడలేరని, మీకు పరిశుద్ధాత్మ లభించనే లభించదని జప్తియందుంచుకొనుము. నమ్మకము గలవారే ధన్యులు. వారే అల్లాహ్‌ను చూసెదరు. అనుమానాల, సందేహాల నుండి విముక్తి పొందిన వారే ధన్యులు. వారే పాపముల నుండి విముక్తి పొందువారు. నమ్మకము సంతృప్తి మీకు ఒసంగబడినచో మీరు ధన్యులు. తరువాత పాపముల అంతమగును. పాపము, నమ్మకము రెండు ఒకేచోట ఉండలేవు. పుట్టలో ఒక విష సర్పమును చూసినచో మీరందరు అందులో మీ చేయిని పెట్టుదురా?. అగ్ని పర్వతము నుండి రాళ్ళ వర్షము కురియు చోట గాని, పిడుగు పడు చోట గాని, సింహ మున్నచోట గాని, మానవులందరిని నాశనమొనర్చు మహామ్మరి వ్యాపించుచోటగాని మీరు నిలబడుదురా?. సర్పము, పిడుగు, సింహము, మహమ్మారిపై నున్న మీ నమ్మకము అల్లాహ్‌పై ఉన్నచో మీరతనిని ఎదురించి శిక్షా మార్గము నవలంభించుట అసాధ్యము. సత్య విశ్వాస బంధమును త్రెంచుకొనుట సాధ్యము కాని పని.

మంచి సన్మార్గము కొరకు అహ్వానితులారా! మీ హృదయములు నమ్మకముతో నిండినప్పుడే మీలో అల్లాహ్ ఆకర్షణ పుట్టును. అప్పుడు మీరు పాపముల నుండి విముక్తి పొందగలరని తెలుసుకొనుము. మాకు నమ్మకముందని మీరందురేమో కాని అది వట్టి భ్రమే. కారణము? వేయవలసిన ముందడుగు మీరేయనే వేయరు. భయపడు రీతిలో మీరు భయపడరు. పాపమును మీరు విడువనే విడువరు. పుట్టలో పామున్నదని తెలిసిన తరువాత అందులో ఎవడైన చేయు పెట్టునా?. తాను తిను అన్నమందు విషమున్నదని నమ్మువాడు ఆ అన్నమును తినునా?ఒక వనము నందు వందల సింహాలున్నది నిశ్చయముగా చూసి అందులో ఎవడు ప్రవేశించును?. మీరు ఆలోచించరా?. మీకు అల్లాహ్‌పై, ప్రళయదినపు శిక్షపై, ప్రతిఫలములపై నమ్మకమున్నచో మీ చేతులు మీ కాళ్ళుగాని, మీ చెవులు, మీ కన్నులు గాని పాపమునకు సాహసించేవా?. పాపము నమ్మమును జయించును. భస్మము చేసి కబళించు అగ్నియందు తమను పడవేయుదురా? నమ్మకపుగోడలు అకాశాన్నంటి ఉన్నవి. షైతాన్ వాటిని దాటలేడు.

నమ్మకముతోనే ప్రతివాడు పరిశుభ్రుడగును, పవిత్రుడగును. దు:ఖమును సహించుశక్తి నొసంగునది నమ్మకమే. అంతేగాదు ఒక రాజును సింహాసనము నుండి దింపి సాధువుగా మార్చునది కూడ నమ్మకమే. నమ్మకము దు:ఖమును సులభతరము చేయును. నమ్మకము అల్లాహ్‌ను చూపించును. దండుగ, నష్టపరిహారము, బూటకము, నిరర్థకము. నమ్మకము నుండే పరిశుభ్రత, పవిత్రత పుట్టును. అల్లాహ్ వరకు చేర్చునది నమ్మకమే. సత్యము నిలకడ దేవదూతల కంటే ఎక్కువ ఇచ్చునది నమ్మకమే. నమ్మక సాధానాలు ప్రవేశ పెట్టని ధర్మము బూటకము. నమ్మకము ద్వారా అల్లాహ్‌ను చూపని ధర్మము బూటకము. ప్రాచీన గాథలు తప్ప మరేమిలేని ధర్మము బూటకము.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 31-33)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (ఉపన్యాసం జల్సా సాలాన ఖాదియాన్ 2016)

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

# అల్లాహ్ తఆలా ఉనికి

## (దైవ ఏకత్వము - ప్రపంచ మతాలు)

قُلۡ یٰۤاَہۡلَ الۡکِتٰبِ تَعَالَوۡا اِلٰی کَلِمَۃٍ سَوَآءٍۭ بَیۡنَنَا وَبَیۡنَکُمۡ اَلَّا نَعۡبُدَ اِلَّا اللّٰہَ وَلَا نُشۡرِکَ بِہٖ شَیۡئًا وَّلَا یَتَّخِذَ بَعۡضُنَا بَعۡضًا اَرۡبَابًا مِّنۡ دُوۡنِ اللّٰہِ ؕ فَاِنۡ تَوَلَّوۡا فَقُوۡلُوا اشۡہَدُوۡا بِاَنَّا مُسۡلِمُوۡنَ ۔

(ఆలె ఇమ్రాన్:65)

کس قدر ظاہر ہے نور اُس مَبدأُ الأنوار کا — بن رہا ہے سارا عالم آئینہ ابصار کا
چاند کو کل دیکھ کر میں سخت بے کل ہوگیا — کیونکہ کچھ کچھ تھا نشاں اُس میں جمالِ یار کا
ہے عَجب جلوہ تری قدرت کا پیارے ہر طرف — جس طرف دیکھیں وہی رہ ہے ترے دیدار کا

కాంతుల ప్రత్యక్ష కేంద్రమైన అతని కాంతి ఎంత స్పష్టమైనది. ప్రపంచమంతయు ఆ కాంతులకు దర్పణమగుచున్నది. నిన్న చంద్రున్ని చూచి నేను చాలా ఆశ్చర్యపడ్డాను. ఎందుకనగా అందులో స్నేహితుని సౌందర్య చిహ్నముండెను. ఓ ప్రియతమా! నలు వైపుల నీ శక్తి మహిమ విచిత్రముగా యున్నది. ఎటు చూచినా నిన్ను తిలకించే దారియే కనిపించుచున్నది. (దుర్రె సమీన్)

అల్లాహ్ తఆలా మానవున్ని సర్వోన్నత ప్రాణిగా సృష్టించి అతని జన్మ ఉద్దేశము وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنْسَ إِلَّا لِيَعْبُدُونِ అని సూచించెను. అనగా నేను మానవుని వివిధ దశలను నా ప్రార్థన కొరకు మాత్రమే, సంపూర్ణ దాసుడగుటకే పుట్టించినాను.

అల్లాహ్ తఆలాను సరియైన రీతిలో ప్రార్థించు, అతని సంపూర్ణ, విధేయ దాసునిగా అగుటకు మొదట అతన్ని గుర్తించి, అతని ఉనికి, లక్షణముల జ్ఞానము కొంత మేరకు పొందవలసిన అవసరమున్నది. ఇందుకు ప్రతి కాలములో, ప్రతి దేశము, జాతిలో సమయానుసారము తమ ప్రవక్తలను పంపు ఏర్పాటు అతడు స్వయముగా చేసినాడు. తద్వారా మానవుడు అతని జ్ఞానమును పొంది, అతనితో సంబంధమును ఏర్పరచుకోవచ్చును.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలిపెను.

وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَّسُولًا أَنِ اعْبُدُوا اللّٰهَ وَاجْتَنِبُوا الطَّاغُوتَ

(అన్నహ్‌ల్:37) అనగా నిశ్చయముగా ప్రతి పక్షములో ఒక ప్రవక్తను మేము పంపితిమి. అల్లాహ్‌ను ఆరాధించుము, విగ్రహాల దరి చేరకుము. (అని వారు ఉపదేశించుచుండిరి) ఈ రకంగా వివిధ ప్రాంతములు, వివిధ కాలములు, వివిధ ప్రజలలో అవతరించిన ఋషి, ముణి, అవతారులు, సందేశహారుల సంయుక్త బోధన దైవ ఏకత్వమును కలిగియుండెను. ఫలితముగా దైవ ఏకత్వమే సర్వ మతాలకు పునాది, వాటి బోధనల సారాంశమైనది.

గౌ॥ శ్రోతలారా! దైవ ఏకత్వమనగా ఏమిటో మొదట మనము చూడవలసిన అవసరమున్నది. ఈ కాలపు అవతారుడు, దైవ జ్ఞాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవ ఏకత్వమును వర్ణించుచు ఇట్లనిరి.

"ఏ అంగీకారముతో మోక్షము ముడిపడియున్నదో, మనతో అల్లాహ్ తఆలా ఆశించు నిజమైన దైవ ఏకత్వ అంగీకారము ఏమనగా అల్లాహ్ తఆలాను అతని ఉనికిపరంగా ఏ వస్తువును కూడ అనగా విగ్రహము కావచ్చును, మానవుడు కావచ్చును, సూర్యుడు కావచ్చును, చంద్రుడు కావచ్చును లేదా తన మనసు కావచ్చును లేదా తన ప్రణాళిక, కుట్ర, మోసము నుండి పవిత్రునిగా భావించుట. అతనకెదురుగా ఏ శక్తివంతున్ని భావించకూడదు, ఏ ఆహార నొసంగున్ని నమ్మకూడదు, ఏ గౌరవమిచ్చువానిని, అవమానించువానిని ఆలోచించకూడదు, ఏ సహాయకున్ని, ఏ సానుభూతిపరున్ని అంగీకరించక పోవడం. రెండవదేమనగా తన ప్రేమను అతనికి ప్రత్యేకించడం, తన ప్రార్థనను అతనికే కేటాయించడం, తన నిరాడంబరతను అతనికే కేటాయించడం, తన ఆశలను అతనితోనే జోడించడం, తన భయమును అతనికే పరిమితం చేయడం. ఏ దైవ ఏకత్వము కూడ ఈ మూడు రకాల విశిష్టత లేనిదే సంపూర్ణము కాదు. ఒకటి ఉనికి పరంగా దైవ ఏకత్వము. అనగా అతని ఉనికికి పోటీగా సకల వస్తువులను శూన్యముగా భావించడం, మిగతా వాటన్నిటిని నాశనమగు, వాస్తవరహితమైనవిగా భావించడం. రెండవది లక్షణముల పరంగా దైవ ఏకత్వము. అనగా సంరక్షణ, దైవత్వ లక్షణాలు అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికి అంగీకరించకూడదు, బాహ్యములో వివిధ సంరక్షకులు, ప్రయోజకులుగా కనిపించే వారందరు అతనిచే కొనసాగుచున్న వ్యవస్థ అని నమ్మడం. మూడవది తన ప్రేమ, స్వచ్ఛత పరంగా దైవ ఏకత్వము. అనగా ప్రేమ మొ॥ వంటి ప్రార్థన విషయాలలో మరెవ్వరిని చేర్చకపోవడం, అతనిలోనే లీనమవడం". (సిరాజుద్దీన్ ఈసాయి కె చార్ సవాలోంకా జవాబ్ - రూహానీ ఖజాయిన్ 12/349,350)

ఇంతకు మించి దైవ ఏకత్వ సంపూర్ణ, స్పష్టమైన పరిచయం చేయరాదు.

గౌ॥ శ్రోతలారా! మనము వివిధ ధర్మములను పరిశీలించినప్పుడు ప్రతి ధర్మపు ప్రాథమిక బోధన దైవ ఏకత్వముపై యున్నదని స్పష్టముగానే తెలుస్తున్నది. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను.

وَاسْأَلْ مَنْ أَرْسَلْنَا مِنْ قَبْلِكَ مِنْ رُسُلِنَا أَجَعَلْنَا مِنْ دُونِ الرَّحْمٰنِ آلِهَةً يُعْبَدُونَ ۔

(జుఖ్‌రుఫ్:46) అనగా మేము నీ కంటే ముందు తమ ప్రవక్తలలో నుండి పంపినవారిని ఇట్లడుగుము. మేము దయామయునికి తప్ప మరో ఆరాధ్య దైవములను చేసివుంటిమా ? వారి ఆరాధనా చేయబడుచుండెనా ?

అల్లాహ్ తఆలా అనుగ్రహముతో నేనిప్పుడు సమయానుసారము హిందు మతము, క్రైస్తవ, సిక్కు, ఇస్లాం మతాల బోధనలను మాత్రమే వివరింతును.

హిందు మతము:

అన్నిటి కంటే ముందు నేను శ్రీ కృష్ణ మహరాజ్ బోధన వైపు ప్రజల దృష్టిని మరల్చదలచితిని. శ్రీ కృష్ణ తన శిష్యుడు అర్జున్ ద్వార దైవ ఏకత్వ బోధనను ఇట్లు తెలిపిరి.

అనగా విశ్వవ్యాప్తముగా ఈశ్వరుడే యున్నాడు. అతడే ఆత్మలను శరీరములలో ప్రవేశింపజేసి విశ్వమునంతటిని తన శక్తితో నిడిపించును. ఓ అర్జునా! అతనిని పూర్తిగా శరణు పొందుము. అతని అనుగ్రహముచే నీవు దివ్యమైన శాంతిని, దివ్యము, శాశ్వతమైన స్థానమును పొందుదువు. (భగవత్ గీతా అధ్యా:18, శ్లో॥61,62)

పవిత్ర ఖుర్ఆన్ కూడ ఇదే బోధనను ఇచ్చెను. وَمَنْ يَتَوَكَّلْ عَلَى اللّٰهِ فَهُوَ حَسْبُهُ అనగా అల్లాహ్ తఆలాను పూర్తిగా నమ్మి, విశ్వసించి అతని శరణములో వచ్చునో అతనికి ఆ ఉనికియే సరి పోవును. అల్లాహ్ ఇట్లనెను.

يَا أَيَّتُهَا النَّفْسُ الْمُطْمَئِنَّةُ ۔ ارْجِعِي إِلَىٰ رَبِّكِ رَاضِيَةً مَّرْضِيَّةً ۔ فَادْخُلِي فِي عِبَادِي ۔ وَادْخُلِي جَنَّتِي ۔

(అల్ ఫజర్:28-31) అనగా ఓ సంతృప్తి ఆత్మా! సంతోషించుచు, సంతోషమును పొందుచు తమ ప్రభువు వైపు తిరిగి పొమ్ము, నుక నా దాసులలో చేరిపొమ్ము, నా స్వర్గములో చేరిపొమ్ము.

మరొక ప్రఖ్యాత శ్లోకము గలదు. అనగా దేవుని ఉనికి ఒక్కటే. కాని విభిన్న నామములతో అతన్ని పిలుస్తారు.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను. اللّٰهُ لَا إِلٰهَ إِلَّا هُوَ لَهُ الْأَسْمَاءُ الْحُسْنَىٰ (తాహా:9) అనగా అల్లాహ్ అతనికి తప్ప మరో ఆరాధ్య దైవము లేదు. అందమైన నామములన్ని అతనివే.

భగవత్ గీతాలో ఏకైక దేవుని ఏ లక్షణములు ప్రస్తావించబడినవో అవే పవిత్ర ఖుర్ఆన్‌లో గలవు. అనగా మానవ జీవిత ఉద్దేశము దేవుడే, అతడు సంరక్షకుడు, అతడు అధినేత, అతడు సాక్షి. అతడే ఆశ్రమము, శరణము, అతడే నిజమైన మిత్రుడు, అతడే మొదలు, అతడే అంతము. అతడే నిధి, అతడే స్వయంభువు, సర్వ స్థితికి కారణుడు.

అనగా గీతాలో ప్రస్తావించబడిన లక్షణములన్నియు పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడినవే. శ్రీ కృష్ణ మహరాజ్ వలె శ్రీ రాంచందర్ జీ మహరాజ్ కూడ అల్లాహ్ తఆలా అవతారులు, సందేశహరులు, భారత దేశ వాసులను పాపముల నుండి పవిత్రులుగా చేయుటకు అల్లాహ్ తఆలా తరపున అవతరించబడిన అవతారులే. కాని వారిని విశ్వసించేవారు కూడ శ్రీ కృష్ణ వలె దేవునిగా నిర్ణయించి వారిని పూజించడం మొదలు పెట్టినారు. వాస్తవానికి వీరిద్దరు ఎన్నడు దేవునిగా ప్రకటించుకోలేదు. తమను తాము మానవులుగా పేర్కొన్నారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ దైవాదేశానుసారము ఇట్లు ప్రకటించుకొనిరి. قُلْ إِنَّمَا أَنَا بَشَرٌ مِّثْلُكُمْ అనగా నేను మీ వలె ఒక మానవున్నే.

**(9 వ పేజిలో చదువుము. )**

# జుమా ప్రసంగము

హజ్రత్ మున్జిర్ బిన్ ముహమ్మద్ బనూ జహ్జబాకు సంబంధించిన వారు. మదీనాకు చేరిన తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మున్జిర్ బిన్ ముహమ్మద్ మరియు తుఫైల్ బిన్ హారిస్‌నకు మధ్య సోదరభావము ఏర్పాటు చేసిరి.

గతంలో కూడ ఒకరిద్దరు అనుచరుల ప్రస్తావనలో బఇరే మవూన సంఘటనకూడ ప్రస్తావించాను. మరొక సారి ఇక్కడ సంక్షిప్తముగా ప్రస్తావించెదను. హజ్రత్ మున్జిర్ అమరత్వంను గూర్చి సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఈ విధముగా వ్రాసినారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 4 సం॥ సిఫర్‌లో మున్జిర్ బిన్ అమర్ అన్సారి నాయకత్వములో అనుచరుల ఒక బృందమును ఇస్లామీయ బోధనను తెలియపరచుటకు పంపిరి. వీరిలో అధికులు అన్సార్‌లోని వారు. వీరి సంఖ్య 70 వుండెను. వీరందరు పవిత్ర ఖుర్‌ఆన్ పాఠకులు. వీరందరు పగటి వేళలో అడవులకు వెళ్ళి వంటచెరుకును కొట్టుకొని వచ్చి వాటిని అమ్మి జీవితంను పోషించుకునే వారు. రాత్రివేళలో వీరు చాలా సమయం ప్రార్థనలలో గడిపేవారు.

మరో కథనములో ఇట్లు గలదు. హజ్రత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅతో హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇట్లు వినిరి. వారిట్లనేవారు. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ రోజున నావైపు చూడసాగిరి. యుద్ధం తరువాత పరిస్థితులు కొంచం మేరుగు పడిన తరువాత వారు సమీపంనకు వచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో చాలా ఇబ్బందిగా ఉండిరి. హజ్రత్ అలీ చేతిలో నీళ్ళ పాత్ర ఉండెను. ఆ నీటితో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ముఖమును శుభ్రపరచు కొనుచుండిరి.

హజ్రత్ హాతిబ్ అత్బ వైపు వెళ్లిరి. అతడు దాక్కొని వుండెను. చివరికి అతన్ని వశపరచుకొనుటలో వారు సఫలీకృతులైరి. హజ్రత్ హాతిబ్ ఖడ్గముతో అతని తలను మొండెముతో వేరు చేసిరి. అతని తల, అతని సామాగ్రి, అతని అశ్వమును పట్టుకొని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సామాగ్రినంతయు హాతిబ్‌కే ఇచ్చివేసిరి. ఆ తరువాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం హాతిబ్ కొరకు ఇట్లు దుఆ చేసిరి. అల్లాహ్ నీతో రాజీ పడుగాక! అల్లాహ్ నీతో రాజీ పడుగాక! అని రెండు సార్లు అనిరి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు బహూకరించిన కంచరి గాడిద తెలుపు రంగులో ఉండేది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ గాడిదనే ప్రయాణానికి అధికముగా ఉపయోగించేవారు. హునైన్ యుద్ధానికి వెళ్ళుటకు కూడ హుజూర్ (స) ఈ గాడిదపైనే ప్రయాణం చేసిరి.

వారి ఈ సహాయ సహాకారముల వల్లనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారి సదుద్దేశము, మంచితనము వల్లనే వారిని క్షమించిరి. అల్లాహ్ తఆలా ఆయా అనుచరుల గొప్ప విశిష్టతలను పాటించు అనుగ్రహము మనకు కలిగించుగాక! వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! (ఆమీన్)

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 27 జులై 2018 ( 27 వఫా 1397 హి.ష) తేదిన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ

అనుచరుల ప్రస్తావనలో భాగంగా నేడు నేను ఇద్దరు అనుచరుల గురించి ప్రస్తావిస్తాను. మొదటివారు హజ్రత్ మున్జిర్ బిన్ ముహమ్మద్ అన్సారి.

హజ్రత్ మున్జిర్ బిన్ ముహమ్మద్ బనూ జహ్జబాకు సంబంధించిన వారు. మదీనాకు చేరిన తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మున్జిర్ బిన్ ముహమ్మద్ మరియు తుఫైల్ బిన్ హారిస్‌నకు మధ్య సోదరభావము ఏర్పాటు చేసిరి. (అత్తబుఖాతుల్ కుబ్రా, సంపుటి3, పుట 248, మున్జిర్ బిన్ ముహమ్మద్ ప్రచురణ, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996)

హజ్రత్ జైబర్ బిన్ అవ్వామ్ (రజి), హజ్రత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅ, హజ్రత్ అబూ సబ్రా బిన్ అబీ రుహుమ్ మక్కా నుండి ప్రస్థానము చేసి మదీనా వచ్చినప్పుడు వారు హజ్రత్ మున్జిర్ బిన్ ముహమ్మద్ గృహములో నివాసముండిరి. (అత్తబుఖాతుల్ కుబ్రా, సంపుటి3, పుట 215, జైబర్ బిన్ అవ్వామ్ (రజి), హాతిబ్ బిన్ అబీ బల్తఅ, అబూ సబ్రా బిన్ అబీ రుహుమ్ ప్రచురణ, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996) హజ్రత్ మున్జిర్ బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. బఇరే మవూన సంఘటనలో వారు అమరులైరి.(అత్తబుఖాతుల్ కుబ్రా, సంపుటి3, పుట 248, మున్జిర్ బిన్ ముహమ్మద్ ప్రచురణ, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996)

గతంలో కూడ ఒకరిద్దరు అనుచరుల ప్రస్తావనలో బఇరే మవూన సంఘటనకూడ ప్రస్తావించాను. మరొక సారి ఇక్కడ సంక్షిప్తముగా ప్రస్తావించెదను. హజ్రత్ మున్జిర్ అమరత్వంను గూర్చి సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఈ విధముగా వ్రాసినారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 4 సం॥ సిఫర్‌లో మున్జిర్ బిన్ అమర్ అన్సారి నాయకత్వములో అనుచరుల ఒక బృందమును ఇస్లామీయ బోధనను తెలియపరచుటకు పంపిరి. వీరిలో అధికులు అన్సార్‌లోని వారు. వీరి సంఖ్య 70 వుండెను. వీరందరు పవిత్ర ఖుర్‌ఆన్ పాఠకులు. వీరందరు పగటి వేళలో అడవులకు వెళ్ళి వంటచెరుకును కొట్టుకొని వచ్చి వాటిని అమ్మి జీవితంను పోషించుకునే వారు. రాత్రివేళలో వీరు చాలా సమయం ప్రార్థనలలో గడిపేవారు. వీరందరు ఒక బావి వలన బీరె మవూన అనబడే ప్రాంతమునకు వీరు చేరినప్పుడు వీరిలోని ఒక వ్యక్తి అనస్ బిన్ మాలిక్‌కు మామయ్య అయిన హరామ్ బిన్ మల్‌హాన్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరపున

ఇస్లాం సందేశము అందించుటకు ఆమిర్ వర్గపు నాయకుడు అబుబరా ఆమిర్ సోదరుని కుమారుడు ఆమిర్ బిన్ తుఫైత్ వద్దకు ముందుగా వెళ్లిరి. మిగతా వారు వెనుక వుండిపోయిరి. హరామ్ బిన్ మల్‌హాన్ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం దూతగా ఆమిర్ బిన్ తుఫైల్, వారి స్నేహితుల వద్దకు చేరిరి. వారు మొదటగా దాంబికముతో ఎంతో గౌరవంగా ఆహ్వానించిరి. కనుక వారు నిశ్చింతగా కూర్చొని, ఇస్లాం సందేశము అందించడం మొదలు పెట్టగా వారిలోని కొందరు దుష్టులు ఒక వ్యక్తికి సంజ్ఞ చేసిరి. అతడు ఈ అమాయకుని వీపుపై బర్చితో దాడి చేసి హతమార్చెను. అప్పుడు హరామ్ బిన్ మల్‌హాన్ *'అల్లాహు అక్బర్ ఫుజ్తు వరబ్బిల్ కాబా'* అనగా అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు. నేను నా లక్ష్యమునకు చేరినాను అని అనుచుండిరి. ఆమిర్ బిన్ తుఫైల్ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం దూతను చంపడమే కాక బనూ ఆమీర్ తెగకు చెందిన వారిని ముసల్మానుల ఇతర జమాఅత్‌ను కూడ హతమార్చలని ప్రోత్సహించెను. ఆ తరువాత అతడు బనూ సలీమ్ వర్గములోని బనూ రేల్, జక్వాన్‌ను తమ వెంట తీసుకొని మిగిలిన నిస్సహాయులైన అనుచరుల సమూహముపై దాడి చేసి అందరిని హతమార్చెను. ముసల్మానులు ఆ మృగతత్వం గల వారిని తమ వైపు వస్తుండగా చూసి మీకు మాకు ఎలాంటి వైర్యము లేదని, మేము మీతో యుద్ధం చేయుటకు రాలేదని, మేము కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపిన ఒక కార్యనిమిత్తం వెళ్ళుచున్నామని , మీతో యుద్ధం చేయాలనే ఆలోచనయే మాకు లేదని వారు ప్రకటించిరి. అయినా కూడ వారిలో ఒక్కరు కూడవారి మాటను పట్టించుకోలేదు. అందరిని ఖడ్గంతో హతమార్చారు. ఆ సమయంలో కేవలం ఒక అనుచరుడు మాత్రమే చివరి ప్రాణాలతో ఉండెను. అతడు కూడ కుంటివాడైనాడు. అయినా కూడ అతడు ఒక కొండను ఎక్కి తనను తాను కాపాడుకొనుటకు ప్రయత్నించెను. ఆ అనుచరుని పేరు కఅబ్ బిన్ జైద్. (వీరిని గూర్చి ప్రస్తావించడం జరిగింది) మరి కొన్ని కథనాల ద్వార మనకు తెలియు విషయమేమనగా, అవిశ్వాసులు వారిపై కూడ దాడి చేసిరి. ఫలితముగా అతడు తీవ్ర గాయాలపాలయ్యెను. అవిశ్వాసులు అతడు మృతి చెందినాడని భావించి అక్కడి నుండి వెళ్ళిపోయిరి. వాస్తవానికి అతనిలో కొన ఊపిరి ఉండెను. ఆ తరువాత అతడు స్వస్థత పొందినాడు.

అనుచరుల ఆ సమూహములో ఇద్దరు అనుచరులు అనగా అమ్రూ బిన్ ఉమయ్యా జమ్రి మరియు ముంజిర్ బిన్ ముహమ్మద్ ఆ సమయంలో ఒంటెలను మేపుటకు తమ సమూహము నుండి దూరం వెళ్ళిరి. వారు దూరం నుండే తమ గుడారాల వైపు చూశారు. పక్షుల గుంపులు వారి గుడారాలపై ఆకాశంలో తిరుగుచుండెను. వారు ఈ దృశ్యభావాన్ని స్పష్టముగా అర్థం చేసుకునే సామార్థ్యం గలవారు. (ఎడారిలో గ్రద్దలు గుంపులు గుంపులుగా తిరుగుచున్నచో వాటికి అక్కడ తినుటకు ఏదో ఉన్నదని అర్థం) అక్కడ యుద్ధం జరిగిందని వారు అర్థం చేసుకున్నారు. వారు తిరిగి వచ్చి చూడగా అవిశ్వాసుల దౌర్జన్యపు రక్తపాతంను వారి కళ్ళ ఎదుట కనిపించ సాగింది. దూరం నుండే వారు ఆ దృశ్యాన్ని చూసి ఇకపై ఏమి చేయాలని ఆలోచించుకోసాగిరి. వారిలో ఒకరు మనం ఇక్కడి నుండి వెంటనే వెళ్ళిపోవాలని, ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు జరిగిన విషమంతయు తెలియజేయాలని తమ అభిప్రాయమును తెల్పగా, మరొకరు ఆ అభిప్రాయమును అంగీకరించలేదు. పైగా నేను ఇక్కడి నుండి పారిపోవాలను కోవడం లేదు. మన నాయకుడు ముంజిర్ బిన్ అమ్రూ ఎక్కడైతే అమరులైనారో అక్కడే మనం కూడ పోరాడాలని పిలుపినిచ్చెను. ఆ విధముగా వారివురు ముందుకు వెళ్ళి వారితో పోరాడి, చివరికి అమరులైనారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 518-519, రచన హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి)) అనగా ముంజిర్ బిన్ ముహమ్మద్ ఒంటెలను మేపుటకు వెళ్ళెను, కాని వారు తిరిగి వచ్చిన తరువాత వారు కూడ శత్రువులతో విరోచతముగా పోరాడి ప్రాణాలు అర్పించిరి. ఆ విధముగా వారు హిజ్రి 4వ సంవత్సరము అమరులైనారు.

రెండవ అనుచరుని పేరు హ్రజత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅ, వీరు నఖమ్ వర్గమునకు చెందినవారు. హ్రజత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅకు బనూ అసద్ మిత్రపక్షము. వారి ఉర్ఫ్ అబూఅబ్దుల్లాహ్. అబూ ముహమ్మద్ అనే ఉర్ఫ్ కూడ వారికి ఉండేదని మరొక కథనములో గలదు. వాస్తవానికి హ్రజత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅ యెమెన్ వాస్తవ్యులు. ఆసిమ్ బిన్ ఉమర్ ఇలా ఉల్లేఖించిరి. హ్రజత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅ మరియు వారి బానిస సాద్ మక్కా నుండి మదీనాకు ప్రస్థానము చేసినప్పుడు ఇద్దరు కూడ హ్రజత్ ముంజిర్ అబీ ముహమ్మద్ బిన్ ఉఖ్బా గారి వద్ద వుండిరి. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅ మరియు రుఖైలా బిన్ ఖాలిద్ మధ్య సోధరభావంను నెలకొల్పిరి. హ్రజత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅ బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు మిగతా అన్ని యుద్ధములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట వుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి ఒక ప్రచార ఉత్తరము ఇచ్చి ఇస్కందరియా దేశానికి చెందిన మఖూఖస్ వద్దకు పంపిరి. హ్రజత్ హాతిబ్ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా బాణము విసురు వారిలో ఉండిరి. మూర్ఖత్వ కాలములో హ్రజత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅ ఖురైష్ అశ్వరోధకులలో, కవులలో ఒకరని కొందరంటారు. హ్రజత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅ ఉబైదుల్లాహ్ బిన్ హమీద్ బానిసగా వుండిరని, అనంతరం మకాతిబత్ (ధనము చెల్లించి స్వతంత్రత పొందుట) ద్వారా స్వతంత్రత పొందిరని మరి కొందరంటారు. కాని మకాతిబత్ పరిహారమును మక్కా విజయము తరువాత వారు చెల్లించిరి.

(అసదుల్ ఘాబా సంపుటి 1, పుట 491, హాతిబ్ బిన్ అబి బల్తఅ (రజి) ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2003) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 61 ప్రచురణ దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996)(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 242 ప్రచురణ దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996)(అల్ అసాబ ఫిత్తమీజి అస్సహాబ్ సంపుటి 2, పుట 4-5, హాతిబ్ బిన్ అబి బల్తఅ (రజి) ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియ బెహ్‌రూత్1995) హ్రజత్ ఉమ్మె సల్మా ఇట్లనిరి. నా భర్త మరణించిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు వివాహ సంబంధ సందేశమును హ్రజత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅ ద్వారా పంపిరి.

(సహి ముస్లిం, కితాబుల్ జనాయిజ్, బాబ్ మా యుఖాలు ఇందల్ ముసీబత సంపుటి 4, పుట 80, హదీస్ 1516, అనువాదం నూర్ ఫౌండేషన్)

మరో కథనములో ఇట్లు గలదు. హ్రజత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅతో హ్రజత్ అనస్ బిన్ మాలిక్ ఇట్లు వినిరి. వారిట్లనేవారు. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ రోజున నావైపు చూడసాగిరి. యుద్ధం తరువాత పరిస్థితులు కొంచం మేరుగు పడిన తరువాత వారు సమీపంనకు వచ్చిరి. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో చాలా ఇబ్బందిగా ఉండిరి. హ్రజత్ అలీ చేతిలో నీళ్ళ పాత్ర ఉండెను. ఆ నీటితో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ముఖమును శుభ్రపరచు కొనుచుండిరి. ఎవరు మిమ్ములను ఇలా గాయపరచినారని హాతిబ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగిరి. ఉత్బ బిన్ అబీ వఖ్ఖాస్ నా ముఖముపై రాయి విసిరినాడని వారు సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానమిచ్చిరి. హ్రజత్

హోతిబ్ ఇట్లనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హతమార్చబడిరను వార్తను నేను పర్వతముపై వింటిని. ఈ మాటలను విని ఇదే స్థితిలో అనగా ప్రాణము లేని విధముగా ఇక్కడికి వచ్చాను. ప్రాణంలేని జీవిగా మారిపోయాను, శరీరం నుండి ప్రాణం పోవుచున్నట్లు ఉండెను. మరల హజ్రత్ హోతిబ్ ఉత్బా ఎక్కడ ఉన్నడని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగిరి. అందుకు వారు (స) ఫలాన చోట ఉన్నాడని సంజ్ఞ చేసిరి. హజ్రత్ హోతిబ్ అత్బ వైపు వెళ్లిరి. అతడు దాక్కొని వుండెను. చివరికి అతన్ని వశపరచుకొనుటలో వారు సఫలీకృతులైరి. హజ్రత్ హోతిబ్ ఖడ్గముతో అతని తలను మొండెముతో వేరు చేసిరి. అతని తల, అతని సామాగ్రి, అతని అశ్వమును పట్టుకొని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సామాగ్రినంతయు హోతిబ్‌కే ఇచ్చివేసిరి. ఆ తరువాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం హోతిబ్ కొరకు ఇట్లు దుఆ చేసిరి. అల్లాహ్ నీతో రాజీ పడుగాక! అల్లాహ్ నీతో రాజీ పడుగాక! అని రెండు సార్లు అనిరి.

(కితాబ్ అస్సునసుల్ కుబ్రా లిల్ బెహ్‌హఖి, జమఅ అబువాబుల్ అన్‌ఫాల్, బాబ్ అస్సలుబ్ లిల్ ఖితాల్, హదీస్ 13041 భాగం 6, పుట 504, ప్రచురణ అఱ్రషద్ నాష్రోన్ 2004)

హజ్రత్ హోతిబ్ బిన్ అబీ బల్తఅ మదీనాలో హిజ్రి 30వ సంIIలో 65 సంIIల వయసులో మృతి చెందిరి. హజ్రత్ ఉస్మాన్ (రజి) వారి అంత్యక్రియ ప్రార్థన చదివించిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 61 ప్రచురణ దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996) ఆ౦హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హోతిబ్ బిన్ అబీ బల్తఅ ద్వారా ఒక ఉత్తరము ఈజిప్టు గవర్నరు మఖూఖస్‌నకు పంపిరి. ఈ లేఖను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఇలా వ్రాసిరి. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చక్రవర్తులకు పంపిన లేఖలలో ఇది మూడవది. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 818, రచన హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి)) కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని ఆ లేఖను నాలుగవ లేఖగా పేర్కొనడం జరిగింది. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 321) ఏది ఏమైనప్పటికి ఇస్లాం సందేశమును అందించుటకు చక్రవర్తులకు, అధికారులకు వ్రాసిన లేఖలలో ఒక లేఖ ఖైసర్ నాయకత్వములో ఈజిప్టు, ఇస్కందరియా (దేశముల) కు గవర్నరుగా ఉన్న మఖూఖస్‌కు కూడ వ్రాయడం జరిగింది. అనగా వారసత్వముతో గవర్నరుగా వుండెను. ఖైసర్ వలె క్రైస్తవ మతమును పాటించేవాడు. అతని స్వంత నామము జరీజ్ బిన్ మీనా. అతడు అతని పౌరులు ఖబ్తీ జాతికి చెందినవారు. ఆ లేఖను ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులైన హోతిబ్ బిన్ అబీ బల్తఅ ద్వారా పంపిరి. ఆ లేఖ పదాలు ఈ విధముగా గలవు.

بسم الله الرحمن الرحيم - من محمد عبد الله ورسوله الى المقوقس عظيم القبط -
سلام على من اتبع الهدى - اما بعد فاني ادعوك بدعاية الاسلام اسلم تسلم يؤتك
الله اجرك مرتين - فان توليت فعليك اثم القبط - يا اهل الكتاب تعالوا الى كلمة
سواء بيننا وبينكم ان لا نعبد الا الله ولا نشرك به شيئا ولا يتخذ بعضنا بعضا اربابا
من دون الله فان تولوا فقولوا اشهدوا بانا مسلمون -

అడగనిదే ఇచ్చువాడు, పరమకారుణ్యమూర్తి, కర్మలకు ఉత్తమోత్తమ ఫలితము అందించే అల్లాహ్ నామముతో ప్రారంభించుచున్నాను. అల్లాహ్ దాసుడు, అతని ప్రవక్త అయిన ముహమ్మద్ తరపున ఈ ఉత్తరము ఖబ్తీల నాయకుడు మఖూఖస్ పేరున వ్రాయబడినది. మార్గదర్శనము పొందినవానికి శాంతి చేకూరును గాకా!. అనంతరం తెలుపునదేమనగా ఓ ఈజిప్టు గవర్నరు! నేను తమరిని ఇస్లాం మార్గదర్శనము వైపు ఆహ్వానిస్తున్నాను. ఇస్లాంలో చేరి అల్లాహ్ శాంతిని పొందుము. మోక్షమునకు నేడు ఈ మార్గమొక్కటే గలదు. అల్లాహ్ తఆలా నీకు రెండింతలు పుణ్యము అందించును. కాని ఒకవేళ మీరు తిరస్కరించినచో మీతో పాటు మీ ఖబ్తీల పాపమునకు కూడ మీరే బాధ్యులగుదురు. ఓ గ్రంధము పొందిన ప్రజలారా! మనము అల్లాహ్‌ను తప్ప మరెవరిని ఆరాధింపము. దేనిని కూడ అతనికి భాగస్వామిగా జత చేయము. మనలో ఎవ్వడు ఎవడిని అల్లాహ్‌ను తప్ప ప్రభువుగా మరొకడిని ఎన్నుకొనడు. ఈ విధముగా మీకును, మాకును సమానముగా వర్తించు సిద్ధాంతమును అనుసరించెదము రండి. ఒకవేళ వారు కాదన్నచో నీవు ఇట్లనుము. నిశ్చయముగా మేము విశ్వాసులము. మీరు దీనికి సాక్షులు.

ఈ లేఖను హుజూర్ (స) ఆ గవర్నర్‌కు పంపిరి. హోతిబ్ బిన్ బల్తఅ ఇస్కిందరియా చేరుకొని మఖూఖస్ సెక్రటరి అనుమతితో అతనిని కలుసుకొని ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం లేఖను అందించెను. మఖూఖస్ ఆ ఉత్తరము చదివిన తరువాత హోతిబ్ బిన్ అబీ బల్తఅనుద్దేశించి హాస్యపూర్వకంగా అతడిట్లనెను. మీ ఈ నాయకుడు అనగా ఆ౦హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రవక్త అయినచో ఈ ఉత్తరము పంపే బదులు నాకు వ్యతిరేకంగా నాపై వారికి అధిపత్యము కలిగేందుకు ప్రార్థన ఎందుకు చేయలేదు. హోతిబ్ ఇట్లు సమాధానమిచ్చిరి. మీరు సంధించుచున్న ఈ విమర్శ సరియైనచో ఇది హజ్రత్ ఈసా అలైహిస్సలాంనకు కూడ వర్తించును. వారు తమ వ్యతిరేకులకు విరుద్ధముగా ఇటువంటి ప్రార్థన ఎందుకు చేయలేదు? అనంతరం హోతిబ్ ఉపదేశించుచు మఖూఖస్‌తో ఇట్లనిరి. మీరు చాలా నిర్మల మనస్సుతో ఆలోచించండి. ఎందుకనగా ఇంతకు ముందు మీ దేశమైన ఈజిప్టులో ఫిర్ఔన్ అను వ్యక్తి ఉండేవాడు. తానే మొత్తం ప్రపంచానికి దేవున్నని, సర్వాధికారి అని ప్రకటించుకునేవాడు. అతన్ని దేవుడు ఎలా శిక్షించినాడనగా అతడు గతించిన వారికి, భవిష్యత్తు తరాలకు గుణపాఠంగా మిగిలిపోయెను. కనుక నేను సదుద్దేశముతో మీకు తెలుపనదేమనగా మీరు ఇతరుల పరిస్థితులతో గుణపాఠం పొందండి. అంతేగాని ఇతరులకు మీరు గుణపాఠం కాకుండా చూసుకోండి. ఇంత ధైర్యసహసాలతో నచ్చజెప్పుటకు చూసి మఖూఖస్, “ మేము మొదటి నుండి ఒక మతములో కొనసాగుచున్నాము. కనుక మాకు ఇంతకంటే మెరుగైన మతము లభించనంత వరకు మేము దీనిని అనగా క్రైస్తవ మతమును విడిచిపెట్టలేము” అని సమాధానమిచ్చెను. అందుకు హోతిబ్ (రజి) ఇస్లాం సంపూర్ణ ధర్మము, దానిని స్వీకరించినచో ఇతర మతముల అవసరం లేదు. (ఇది చివరి మతము. ఇతర మతములన్నియు ఇందులో విలీనమైపోయినవి.) మీరు ఈసా అలైహిస్సలాంను విశ్వసించుటలో ఈ ధర్మము మీకు ఎలాంటి ఆటంకము కలిగించదు. ఎందుకనగా ప్రవక్తలందరిని విశ్వసించవలెనని ఇది ఆదేశిస్తుంది. హజ్రత్ ఈసా గురించి హజ్రత్ మూసా శుభవార్త అందించినట్లే, మీ ప్రవక్త కూడ మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గురించి శుభవార్త అందించిరి. అప్పుడు మఖూఖస్ ఏదో ఆలోచిస్తూ మౌనముగా ఉండిపోయెను. అనంతరం మరో సమావేశములో కొందరు పెద్ద పెద్ద పాద్రీలు ఉపస్థితులై వుండగా మఖూఖస్ హోతిబ్‌నుద్దేశించి ఇట్లనెను. మీ ప్రవక్త తమ దేశము నుండి బహిష్కరించబడిరని నేను విన్నాను. వారప్పుడు తమ వ్యతిరేకుల గురించి శాపమునెందుకు కోరలేదు. హోతిబ్ ఈ విషయము విని ఇట్లు సమాధానమిచ్చిరి. మా ప్రవక్తను కేవలం తమ ప్రాంతము నుండి మాత్రమే వెళ్ళగొట్టారు. కాని మీ మసీహ్‌ని యూదులు పట్టుకొని శిలువపై ఎక్కించి హతమార్చాలని చూచిరి. అయినను వారు తమ విరోధులకు వ్యతిరేకంగా

శాపము కోరి వారిని హతమార్చలేక పోయిరి. ఈ సమాధానము విని మఖూఖస్ చాలా ప్రభావితుడై ఇట్లనెను. నిశ్చయముగా ఒక వివేకుని తరపున నీవు తెలివిగల దూతగా వచ్చితివని నేను ఆమోదిస్తున్నాను. ఆ తరువాత మరల ఇట్లనెను. మీ ప్రవక్త విషయంలో క్షుణ్ణముగా అధ్యాయనం చేశాము. వాస్తవానికి వారు ఎలాంటి చెడు బోధనలను మీకు నేర్పలేదు. మంచి పని నుండి అడ్డుకోలేదు. ఆ తరువాత అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరముపై తన ముద్రను వేసి ఏనుగు దంతాలతో తయారు చేసిన ఒక పెట్టేలో భద్రపర్చెను. దానిని సురక్షితముగా కాపాడుటకు తనకు అత్యంత నమ్మకమైన ఒక మహిళలకు ఆ పెట్టెను అప్పగించెను. మొత్తానికి అతడు ఆ ఉత్తరమును గౌరవించెను. ఆ తరువాత మఖూఖస్ తన ఆస్థానంలో గల అరబి లేఖకుడిని పిలిపించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరున ఒక లేఖ వ్రాయించెను. ఆ తరువాత ఆ లేఖను హజ్రత్ హాతిబ్‌కు అందించెను. ఆ లేఖ సారాంశమేమనగా, అపార దయామయుడు, పరమ కారుణ్య మూర్తి అయినా ఆ సృష్టి కర్త నామముతో ప్రారంభిస్తున్నాను. ఈ లేఖను ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) నకు ఖత్బీల నాయకుడు మఖూఖస్ నుండి వ్రాయించడం జరుగుతుంది. మీకు శాంతి చేకూరును గాకా!. నేను మీ లేఖను, అందులో గల భావాన్ని అర్థం చెసుకున్నాను. మీ ఆహ్వానంపై ఆలోచించాను. ఒక ప్రవక్త అవతరించుననే విషయం నాకు తెలియును. కాని అతడు సిరియా దేశంలో అవతరించునని నేను భావించేవాడిని. (అరబ్‌లో కాదు) అంతేగాకుండా నేను మీ రాయబారి పట్ల గౌరవ మర్యాధలతో వ్యవహరించాను. వారితో పాటు ఇరువురు కన్యలను పంపుచున్నాను. వీరికి ఖత్బీ జాతిలో చాలా పేరు ప్రతిష్టలు గలవు. వీరు సంపన్న కుటుంబాలకు చెందిన కన్యలు. అంతేగాకా మీకోసం విలువైన వస్త్రములను పంపుచున్నాను, ప్రయాణానికి అనుకూలముగా ఉండుటకు ఒక కంచర గాడిదను కూడ పంపుచున్నాను. కృతజ్ఞతలతో....... ఆ తరువాత అతని సంతకం గలదు.

ఈ ఉత్తరము ద్వారా తెలియునదేమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దూతతో మఖూఖస్ చాలా మర్యాదగా వ్యవహరించెను. అతడు వారి సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటనలో కొంత మేరకు ఆసక్తిని చూపెను. ఏది ఏమైనప్పటికి అతడు ఇస్లాం స్వీకరించలేదు. అతడు క్రైస్తవ మతంలో వుండగానే మృతిచెందాడని ఇతర కథనములతో తెలుస్తున్నది. అతని సంభాషణ ద్వారా తెలియు మరొక విషయమేమనగా, అతనికి ధార్మిక అంశాలలో ఆసక్తి ఉన్నప్పటికి, ఈ విషయంలో అతడు తీసుకోవలసిన సరైన నిర్ణయమును తీసుకోలేదు. అందుకే అతడు చూడడానికి గౌరవమును ప్రదర్శించినను వాస్తవానికి అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆహ్వానమును స్వీకరించలేదు.

మఖూఖస్ పంపిన ఇరువురు కన్యల పేర్లు ఈ విధముగా గలవు, ఒకరి పేరు మారిఅ కాగా, మరొకరి పేరు సీరీన్. వీరిరువురు అక్కాచెల్లెలు. అతడు లేఖలో వ్రాసినట్లుగా వారు ఖత్బీ జాతికి చెందినవారు. స్వయముగా మఖూఖస్ కూడ ఖత్బీ జాతికి చెందినవాడే. ఈ ఇరువురు కన్యలు సాధారణ కుటుంబానికి చెందినవారు కాదు. మఖూఖస్ లేఖలో వ్రాసినట్లుగా వారికి వారి జాతిలో చాలా పేరు ప్రఖ్యాతలు గలవు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు మరల ఇలా వ్రాసిరి. ఈ అంశం ద్వార తెలియునదేమనగా వాస్తవానికి ఈజిప్టు ప్రజలకు ఒక ఆచారము ఉండేది. వారు తమ అత్యంత గౌరవప్రదముగా భావించే అతిథులకు తమ ఆచారము ప్రకారము వారితో సత్సంబంధములు నెలకొల్పుటకై తమ వంశములో నుండి లేదా తమ జాతికి చెందిన అతి సాంప్రదాయబద్ధమైన యువతులను వివాహం చేసుకొనుటకు వారికి పంపేవారు. మరల వారిట్లు వ్రాసిరి. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ఈజిప్టుకు వెళ్ళినప్పుడు అక్కడి చక్రవర్తి కూడ ఆ కాలంలో వారికి ఒక సాంప్రదాయబద్ధమైన యువతిని అనగా హజ్రత్ హాజరను వివాహం చేసుకొనుటకు అప్పగించిరి. తరువాత కాలంలో వారే హజ్రత్ ఇస్మాయిల్ మరియు అనేక అరబ్ తెగలకు తల్లిగా ప్రసిద్ధికెక్కిరి. మొత్తానికి మఖూఖస్ పంపిన ఇరువురు యువతులు మదీనా చేరుకోగా, వారిలో ఒకరైన మారిఅను స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం చేసుకోగా, వారి చెల్లెలు అయినా సీరియన్‌ను అరబ్‌కు చెందిన ప్రముఖ కవి హస్సాన్ బిన్ సాబిత్‌కిచ్చి వివాహం జరిపించిరి. ఈ పుణ్యాత్మురాలైన మారిఅ నుండే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు హజ్రత్ ఇబ్రాహీం అనే కుమారుడు జన్మించెను. ప్రవక్తృత్వ కాలంలో జన్మించిన ఏకైక సంతానం. ఇక్కడ తెలుపవలసిన మరొక విషయం ఏమనగా ఈ ఇరువురు సోదరీమణులు మదీనాకు చేరుకోవడానికి ముందే హజ్రత్ హాతిబ్ బిన్ అబ బల్తఅ (రజి) ప్రచారం వలన ఇస్లాంను స్వీకరించిరి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు బహూకరించిన కంచరి గాడిద తెలుపు రంగులో ఉండేది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ గాడిదనే ప్రయాణానికి అధికముగా ఉపయోగించేవారు. హునైన్ యుద్ధానికి వెళ్ళుటకు కూడ హుజూర్ (స) ఈ గాడిదపైనే ప్రయాణం చేసిరి.

(సీరత్‌ఖాతమున్నబీయ్యాన్ పుట 818-821, రచయిత, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి)).

మఖూఖస్‌నకు వ్రాసిన ఉత్తరము గురించి ఒక అదనపు విషయము తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. రోమ్ రాజుకు వ్రాసిన ఉత్తరములోని అంశమే ఇందులో గలదు. అందులో వున్న తేడా ఏమనగా మీరు విశ్వసించనిచో రోమ్ పౌరుల పాపము మీపై పడును. ఇందులో ఖబ్తీల పాపము మీపై పడునని గలదు. హాతిబ్ (రజి) ఈజిప్టు చేరినప్పుడు మఖూఖస్ తన రాజధానిలో కాక ఇస్కందరియాలో వుండెను. హాతిబ్ అస్కందరియా వెళ్ళిరి. అక్కడ సముద్ర తీరాన రాజు ఒక సమావేశము జరుపుచుండెను. హాతీబ్ కూడ ఒక పడవలో ప్రయాణించి ఆ ప్రాంతమునకు చేరుకొనెను. చుట్టు పహారా ఉన్నందున వారు (హాతిబ్) దూరము నుండే ఉత్తరమును పైకి లేపి చూపుచు పిలువడం మొదలు పెట్టిరి. అది గమనించిన రాజు ఆ వ్యక్తిని తీసుకొచ్చి తన సమక్షములో ప్రవేశపెట్టాలని ఆజ్ఞాపించెను.

మరల వారు (రజి) ఇలా వ్రాసిరి. హాతీబ్ (రజి) మఖూఖస్‌నుద్దేశించి ఇలా సంభాషించెను. “దేవునిపై ప్రమాణం. హజ్రత్ ఈసా(అ) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి తెలిపినంత స్పష్టముగా కూడ హజ్రత్ ఈసా (అ) ను గూర్చి హజ్రత్ మూసా (అ) తెలుపలేదు. మీరు యూదులను ఈసా అలైహిస్సలాం వైపునకు ఆహ్వానించినట్లే మేము కూడ మిమ్ము ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంవైపు ఆహ్వానిస్తున్నాము. మరల ఇట్లనెను. ప్రతి ప్రవక్తకు ఒక సమాజం ఉంటుంది. ఆ ప్రవక్త పట్ల విధేయత చూపడం ఆ సమాజికుల బాధ్యత. కావున అల్లాహ్ తఆలా ప్రపంచము మొత్తంనకు ప్రవక్తగా అవతరింపజేసిన ఒక ప్రవక్త కాలమును మీరు కూడ పొందినారు. ఇప్పుడు వారిని స్వీకరించుట మీ బాధ్యత. అంతేగాకుండా మా ధర్మము మిమ్ము మసీహ్‌ను విశ్వసించకుండా అడ్డుకోవడం లేదు. పైగా మసీహ్‌ని విశ్వసించాలని మేము కూడ ఇతరులకు తెలుపుచున్నాము. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 322) వీరు చాలా ధైర్యముతో, తెలివితో ప్రచార బాధ్యతలను నిర్వర్తించారు. ఒక అధికారి, గవర్నరు లేదా రాజుతో వారు భయపడలేదు.

మరల మక్కా వారికి ఒక మహిళ ద్వారా లేఖను పంపినది కూడ ఈ హాతిబ్ బిన్ అబూ బల్తఅయే. వీరే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాపై దండయాత్రకు వస్తున్నారనే సమాచారంను ఒక మహిళ ద్వారా మక్కా వాసులకు తెలియజేయుటకు ప్రయత్నించారు. ఈ సంఘటన కథనములలో ఈ విధముగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాను జయించుటకు సైన్యాన్ని తీసుకొని వెళ్ళుచున్న సమయంలో హుజూర్ (స) ఒక అనుచరుడు హజ్రత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅ మక్కాకు చెందిన ఖురైష్‌లకు ఈ సమాచారమును చేరవేయుటకు ఒక మహిళకు లేఖను ఇచ్చి పంపెను. హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ షా గారు బుఖారిని విశ్లేషిస్తూ ఈ విధముగా వ్రాసిరి. “ ఈ సంఘటనను వివరించుటకు ముందు బుఖారి గారు ఈ క్రింది ఖుర్‌ఆన్ సూక్తిని లిఖించిరి. లా తత్తఖిజు అదువ్వి వ అదువ్వకుం అవ్‌లియాఅ ఓ విశ్వాసులులారా! నా శత్రువును, మీ శత్రువులను ఎప్పుడు కూడ స్నేహితుడిని చేసుకొనకుము. హజ్రత్ అలీ (రజి) ఈ విధముగా ఉల్లేఖించిరి. వారిట్లు తెల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను జుబైర్ మరియు ముఖ్దాద్ బిన్ అస్వద్‌ను పిలిచి, మీరు రౌజతే ఖాఖ్‌కు చేరుకొనుము, ఇది ఒక ప్రాంతము పేరు. అక్కడ వేగంగా ప్రయాణం చేయుచున్న ఒక మహిళ మీకు కనిపించును. ఆమే వద్ద ఒక ఉత్తరము ఉన్నది. మీరు ఆ ఉత్తరమును ఆ మే నుండి తీసుకొనుము. మేము బయలుదేరాము, మా గుర్రాలు వేగంగా మమ్ములను ఆ ప్రాంతానికి త్వరగా చేర్చినవి. మేము రౌజతే ఖాఖ్‌కు చేరుకునే సమయానికి అక్కడ ఒక మహిళ ప్రయాణికురాలు కనిపించినది. మేము ఆ మహిళతో నీ వద్ద ఉన్న ఉత్తరమును మాకు ఇవ్వమని అడిగాము. అందుకు ఆ మహిళ నా వద్ద ఎలాంటి ఉత్తరము లేదని వారించసాగిందినది. నీవు ఉత్తరము ఇచ్చినచో బాగుండును. లేనిచో మేము నిన్ను వివస్త్రను చేసి నిన్ను పరీక్షించవలసి వచ్చును అని హెచ్చరించిరి. అప్పుడు ఆ మహిళ ఆ ఉత్తరమును తన కొప్పులో నుండి తీసి ఇచ్చినది. మేము ఆ ఉత్తరమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుక వచ్చితిమి. ఆ ఉత్తరము తెరచి చూడగా అందులో మక్కాకు చెందిన ఖురైష్‌ల పేరుకు హాతిబ్ బిన్ అబి బల్తఅ వ్రాయునది అని వ్రాసి ఉన్నది. అందులో అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సంకల్ప కార్యమును గూర్చి తెలుపు వ్రాసెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హాతిబ్ బిన్ అబి బల్తఅను పిలిపించిరి. ఆ తరువాత హాతిబ్ నీవు ఇదేం పని చేశావని ప్రశ్నించిరి. అందుకు వారు ఓ రసూలుల్లాహ్! నా విషయంలో త్వరగా నిర్ణయము తీసుకొనకుము. నేను ఖురైష్‌ల వంశానికి చెందిన వాడను కాను. మక్కా నుండి ప్రస్థానం చేసి వచ్చిన ఈ ముసల్మానులకు మక్కాలో బంధువులు ఉన్నారు. వీరు ఏదో ఒక విధముగా వారి ఆస్థులను, అంతస్థులను కాపాడుకుంటూ వస్తున్నారు. కావున నేను ఆలోచించినదేమనగా, ఆ మక్కా వారిపై నేను ఏదో ఒక విధముగా ఉపకారమును చేసినచో అందుకు ప్రతిఫలముగా వారు నా ఆస్థులను, అంతస్థులను కాపాడెదరని నేను భావించాను. అంతేగాని నేను ఈ పనిని అవిశ్వాసంతో గాని, దాంబికముతో గాని చేయలేదు. ఇస్లాంను స్వీకరించిన తరువాత అవిశ్వాసమును ఎవరు ఇష్టపడరు. ఈ వాదన విన్న తరువాత అతడు మీకు సత్యాన్ని తెలిపినాడని హుజూర్ (స) తెల్పిరి. హజ్రత్ ఉమర్ (రజి) ఆ సమయంలో అక్కడే ఉండెను. వారిట్లనిరి. ఓ రసూలుల్లాహ్! మీరు నాకు అనుమతినిచ్చినచో నేను ఈ కపటుని తలను ఒకే ఒక వేటుతో తీసివేయుదును. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. వీరు బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. బదర్ పాల్గొన్నవారిని గూర్చి అల్లాహ్ తఆలా ఏమని ప్రశంసించాడో మీకు తెలియదా?. మీకు నచ్చిన విధముగా జీవించుము, మీ పాపములన్నియు నేను క్షమించివేశానని తెలిపెను. ”

(సహి బుఖారి , కితాబుల్ జిహాద్, హదీస్ 3007)

హజ్రత్ వలి ఉల్లాహ్ షా గారు సహి బుఖారి హదీస్‌ను విశ్లేషిస్తూ ఈ విధముగా పేర్కొనిరి. “ మరొక హదీసులో ఆ మహిళను అన్యారాధకురాలిగా పేర్కొనడం జరిగింది. ఆమేను వెంబడించే వారిలో హజ్రత్ అలీ (రజి) హజ్రత్ అబూ మర్సద్ ఘన్వీ (రజి), హజ్రత్ జుబైర్ (రజి) గలరు. ఆ మహిళ ఒంటెపై ప్రయాణిస్తున్నట్లుగా వ్రాయబడింది. ఉత్తరమును దాచు విషయంను గూర్చి మరొక కథనములో ఈ విధముగా గలదు, ఆ మహిళ మమ్ములను శ్రేయోభిలాషిగా భావించినప్పుడు తన నడుముకు కట్టుకున్న వస్త్రము వైపు వంగిచూసుకున్నది. ఆ తరువాత ఆ ఉత్తరమును తీసి అప్పగించినది. మేము ఆ మహిళను వెంటతీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో ప్రవేశపెట్టితిమి.


హజ్రత్ ఉమర్ (రజి) ఇలా తెల్పిరి. అతడు అల్లాహ్ మరియు అతని ప్రవక్త మరియు ఇతర విశ్వాసుల పట్ల ద్రోహం చేసెను. ఓ రసూలుల్లాహ్ ! నీవు నాకు అనుమతినిచ్చినచో నేను అతని తలను నరికివేయుదును. అందుకు హుజూర్ (స) ఇట్లనిరి. అతడు (హాతిబ్ బిన్ అబి బల్తఅ) బదర్ యుద్ధంలో పాల్గొన్న వారిలోని వారు కాదా?. మరల వారిట్లనిరి. అల్లాహ్ తాలా బదర్ యుద్ధములో పాల్గొన్న వారి కొరకు స్వర్గమును ఏర్పాటు చేశాడని నేను భావిస్తున్నాను. లేదా ఇలా అని ఉ ండవచ్చును. మిమ్ములను క్షమించి వదిలివేయుచున్నాను. ఈ పదాలు విన్న తరువాత హజ్రత్ ఉమర్ (రజి) కండ్లలో నుండి కన్నీరు కారసాగాయి. ఆపై అల్లాహ్ మరియు అతని ప్రవక్తయే బాగుగ ఎరుగుదురు అని సమాధాన మిచ్చిరి.”

(సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, హదీస్ 3983)

హజ్రత్ అబూబకర్ (రజి) కూడ హజ్రత్ హాతిబ్‌ను ఈజిప్టు గవర్నరు ముఖూఖస్ వద్దకు పంపిరి. అప్పుడు వారొక ఒప్పందము కుదిర్చిరి. హజ్రత్ అమర్ బిన్ ఆస్ ఈజిప్టుపై దాడి చేసేంత వరకు ఇరువురి మధ్య ఈ శాంతి ఒప్పందము కొనసాగినది.

(అల్ ఇస్తియాబ్, సంపుటి 1, పుట 376, హాతిబ్ బిన్ అబి బల్తఅ (రజి) ప్రచురణ, దారుల్ కుతుబుల్ ఇల్మియ బెహరూత్ 2002)

హజ్రత్ హాతిబ్ గురించి మరికొన్ని వివరములు ఇట్లు గలవు.





చాలా అందమైనవారు, గడ్డము వొత్తుగావుండెను. ఎత్తు తక్కువుండిరి. వ్రేళ్లు చాలా దొడ్డుగా వుండేవి.

యకూబ్ బిన్ ఉత్బ ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ హాతిబ్ బిన్ అబీ బల్తఅ మృతి చెందుటకు ఒక రోజు వరకు రోజు తన వద్ద నాలుగు వేల దిర్హమ్, దీనార్లు గలవు. వారు దాన్యపు వ్యాపారము చేసేవారు. తమ ఆస్థిపాస్థులను వారు మదీనాలో వీడిరి. (అత్తబుఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 61, ప్రచురణ దారుల్ అహయ అత్తరాసుల్ అరబి బెహ్రూత్ 1996) హజ్రత్ జాబిర్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఒక సారి హజ్రత్ హాతిబ్ బానిస రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఓ అల్లాహ్ ప్రవక్త! హాతిబ్‌ను అల్లాహ్ తఆలా తప్పక నరకములో పడవేయునని ఫిర్యాదు చేసెను. (అతన్ని వారు కోపగించి వుండవచ్చును.) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని ఇట్లు మందలించిరి. నీవు అసత్యము పలుకుచున్నావు. అతడు అందులో (నరకములో) ఎట్టి పరిస్థితిలో ప్రవేశించడు. ఎందుకనగా అతడు బదర్ యుద్ధములో, హుదైబియా శాంతి ఒప్పందములో పాల్గొన్నాడు.

(సునన్ తిర్మిజి, అబ్వాబుల్ మనాఖిబ్, బాబ్ ఫిమన్ సబ్బ అస్‌హాబున్నబీ (స) హదీస్ 3864)

ముందుగా తెల్పినట్లు హాతిబ్ (రజి) ఒక వ్యాపారి. మార్కెట్‌లో సరుకును అమ్మేవారు. సరుకులను కొనుగోలు చేయుటకు, వస్తువులకు ధరను నిర్ణయించుటకు ఇస్లామి సూత్రం ఏమిటి?. ఈ విషయమును తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా తెల్పిరి. " రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మదీనాలో ధరను నిర్ణయించుటలో ఇస్లామీయ ప్రభుత్వం అధికారమును కల్గి ఉండేది. కావున హదీసులలో ఈ విధముగా గలదు. హజ్రత్ ఉమర్ (రజి) ఒకసారి మదీనా వీధులలో పర్యటించసాగిరి. హాతిబ్ బిన్ అబి బల్తఅ అను వ్యక్తి రెండు బస్తాల ఎండు ద్రాక్షను అమ్ముటకు సిద్దముగా ఉండిరి. హజ్రత్ ఉమర్ (రజి) వారిని వాటి ధర అడిడి తెలుసుకొనిరి. అందుకు వారు ఒక దర్హమ్‌కు రెండు కుంచాలని సమాధానమిచ్చిరి. ఈ ధర నిర్ణయిత ధర కన్న చాలా తక్కువ గా ఉండెను. అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) అతనిని ఇంటికి వెళ్లి నీ సరుకును అమ్ముకో అని అక్కడి నుండి పంపివేసిరి. ఎందుకనగా ధర చాలా తక్కువగా ఉన్నది. ఇంత తక్కువ ధరకు అమ్మడం సమంజసం కాదు. దీని వలన మార్కెట్ విలువ పడిపోతుంది. ప్రజలకు మార్కెట్ సంస్థపై నమ్మకం పోతుంది." మార్కెట్ నిర్ణయించిన ధర ఎక్కువగా ఉన్నచో ప్రజలు మా నుండి అక్రమముగా వసూలు చేస్తున్నారని భావించెదరు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇలా వ్రాసిరి. విశ్లేషకులు ఈ అంశంపై చాలా చర్చించారు. కొందరు ఈ విషయంలో హజ్రత్ ఉమర్ (రజి) తన అభిప్రాయమును మార్చుకున్నట్లు కూడ కొన్ని కథనాలను ప్రవేశపెట్టారు. మొత్తానికి విశ్లేషకులు హజ్రత్ ఉమర్ (రజి) విధానమును ఆమోదించదగినదని ప్రశంచిరి. ఇస్లామీయ ప్రభుత్వ బాధ్యత ఏమనగా అది ధరను నిర్ణయించవలెను. అలా కానిచో జాతి ప్రజల న్యాసము, న్యాయము పతనమగును. ఇక్కడ మరొక విషయమును గుర్తుంచుకోవాలి. కేవలం మార్కెట్ కు తీసుకవచ్చే సరుకుల వరకే ఈ విధానం చెల్లుతుంది. మార్కెట్‌కు తీసుకరాకుండ స్వయముగా అమ్ముకునే వారి విషయం ఇక్కడ ప్రస్తావించలేదు. కావున ఏ సరుకులను మార్కెట్‌కు తీసుకవచ్చి అమ్మకాలు, కొనుగోలు జరుపుతుంటారో వాటికి ఒక నిర్ణయిత ధరను ప్రతిపాధించడం ఇస్లామీయ ప్రభుత్వాల బాధ్యత. తద్వారా ఏ వ్యాపారి కూడ వాటి ధరలో ఎలాంటి ఎచ్చుతగ్గులు చేయకుండా నివారించవచ్చును. ఈ విషయాన్ని కొన్ని హదీసుల ద్వారా విశ్లేషకులు వివరించడం జరిగింది.

(ఖుత్బాతే మహమూద్, సంపుటి 19, పుట 308, జుమా ప్రసంగం జూన్ 10, 1938)

కంచెలు, అక్కడ త్రాగునీటి కొరకు బావులను తవ్వించుట ఇస్లామీయ ప్రభుత్వ బాధ్యత. ఒకసారి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హాతిబ్‌తో ఒక కంచెలో ఒక బావి తవ్వించిరి. హదీసులలో ఇట్లు గలదు. బనూమస్తలక్ యుద్ధము నుండి తిరిగి వచ్చుచున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నకీ ప్రాంతము నుండి వెళ్ళిరి. అక్కడ విశాల ప్రాంతము, గడ్డిని చూచిరి. చాలా బావులుండెను. అక్కడి భూమి నీరు కూడ మంచిగా వుండెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బావుల నీటి గురించి అడిగిరి. ఓ అల్లాహ్ ప్రవక్త! నీరు చాలా మంచిగానే వుంది, కాని మేము ఈ బావులను ప్రశంసించినప్పుడు వాటి నీటిమట్టం తగ్గిపోతుంది. బావులు నిరుపయోగంగా మారిపోతాయని అనిరి. అందుకు అక్కడ ఒక బావి త్రవ్వాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హాతిబ్ అబీ బల్తఅను ఆదేశించిరి. అనంతరం అక్కడి నకీ ప్రాంతమును కంచెగా మార్చాలని ఆదేశిచిరి.

హజ్రత్ హాతిబ్ అబీ బల్తఅ సద్గుణములను ప్రస్తావించుచు 'సీరతుస్సహాబ' పుస్తక రచయిత ఇట్లు వ్రాసిరి. చాలా విశ్వసనీయులు. ఉపకారమును గుర్తించేవారు, స్పష్టముగా సత్యము పలకడం వారి ప్రత్యేక గుణాలు. బంధుమిత్రులను బాగోగులను చాలా చక్కగా చూసుకునేవారు. మక్కా విజయము సమయమున అన్యారాధకులకు వ్రాసిన ఉత్తరమును నేనింతకు ముందు ప్రస్తావించినాను. బంధువుల సహాయము వల్లనే వారలా చేసిరి. వారి ఈ సహాయ సహాకారముల వల్లనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారి సదుద్దేశము, మంచితనము వల్లనే వారిని క్షమించిరి. అల్లాహ్ తఆలా ఆయా అనుచరుల గొప్ప విశిష్టతలను పాటించు అనుగ్రహము మనకు కలిగించుగాక! వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! (ఆమీన్)

**యుగ పురుషుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశము**

కేవలం మాటల ద్వారనే కాకుండా ఆచరించి చూపగల వారి అవసరమే మాకు గలదు.......... ఇస్లాం ప్రచార నిమిత్తం ఇట్టి స్వభావం గల వారి పర్యటనలే శ్రేయస్కారం, కాని ఈ మార్గంలో తమ జీవితాలను అర్పించగల ఇట్టి యోగ్యులు ఎలా చేజిక్కగలరు, ఇస్లాంను వ్యాపింపజేయుట కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు కూడ సుదూర ప్రాంతాల పర్యటనలకు వెళ్ళేవారు, నేడు చైనా దేశంలో నున్న కోట్లాది ముసల్మానులను గమనించి నట్లయితే ఆ దేశంనకు కూడ ప్రవక్త గారి అనుచరులు చేరుకున్నట్లు తెలుస్తుంది.

నేడు కూడ ఆ విధముగానే ఇరవై లేదా ముప్పై మంది వివిధ సుదూర దేశాలకు వెళ్ళినట్లయితే ప్రపంచంలో ఇస్లాం ప్రచారంను అతి తొందరగా వ్యాపింపజేయగలము, కాని ఎప్పటి వరకయితే మా ఆశయంతో తృప్తి చెందు వ్యక్తులు తారసపడరో అప్పటి వరకు మేము వారికి పూర్తి అధికారములు ఇవ్వలేము, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు ఎంతటి శ్రమజీవులు, తృప్తి గల వారనగా కొన్ని సంధర్భాలలో కేవలం చెట్ల ఆకులనే భుజించి ఆకలి తీర్చుకొనేవారు......

((మల్ఫూజాత్ సంపుటి 10, పుట 241-242)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హెూటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

(2 వ పేజి తరువాత చదువుము. )

శ్రీ రాంచదర్ మహరాజ్ కూడ ఇట్లనిరి. అనగా నేను తనను తాను కేవలం ఒక మానవునిగా, దశరథ్ కుమారునిగా మాత్రమే ఎరుగుదును. (యుద్ధ కాండము: 11:117)

ఇంకా శ్రీ రాంచదర్ మహరాజ్ స్వయముగా తనను తాను ఏకైక దేవుని సేవలో సమర్పించుచు ఇట్లనిరి. అనగా ప్రపంచమంతా ఆశ్రయము, కేంద్రము ఆ ఏకైక, సాటి లేని దేవుని శరణములో గలదు. నన్ను నేను సమర్పించుచున్నాను. అల్లాహ్ కొరకు నేను నా బంధువులను, నగదును, ధనమును వీడుచున్నాను. నా జీవితమంతయు, నా విశ్రాంతి మొత్తము దేవునికి అప్పగించుచున్నాను. (యుద్ధ కాండము:19:5-7)

శ్రీ కృష్ణ మహరాజ్ అల్లాహ్ తఆలా సందేశహరుడు, అవతారుడు, దైవ ఏకత్వవాదిగా యున్నట్లే శ్రీ రాంచందర్ మహరాజ్ కూడ అల్లాహ్ తఆలాపై నమ్మకము కలిగియుండిరి. వారు ఎన్నడు తనను తాను దేవునిగా ప్రకటించుకోలేదు. ఒక మానవునిగా పేర్కొని దైవ ఏకత్వ వాదిగా తనను ఏకైక దేవునికి అప్పగించిరి. అనగా వారు స్వయముగా ఒక సంపూర్ణ మానవులుగా యుండిరి.

క్రైస్తవ మతము:

గౌ॥ శ్రోతలారా! ఇదే విధముగా హజ్రత్ మూసా అలైహిస్సలాంపైన అవతరించిన శాసన పుస్తకము తౌరాత్ కూడ దైవ ఏకత్వమును బోధించును. వారి తరువాత వచ్చిన అనేక సందేశహరులు అలైహిముస్సలాం కూడ మూసా బోధనలను వ్యాపించుచు దైవ ఏకత్వమును బోధించెను. తుదకు మూసా పరంపరలో చివరి ప్రవక్త హజ్రత్ ఈసా అలైహిస్సలాం కూడ దైవ ఏకత్వమును బోధించిరి. కనుక ఇంజీల్‌లో పదే పదే దైవ ఏకత్వమును బోధించిరి. కేవలం కొన్ని సూచనలను మాత్రమే మీ ముందు ప్రవేశపెట్టుచున్నాను.

యుహన్నా ఇంజల్‌లో ఇట్లు వ్రాసి యున్నది. ఏకైక సత్యమైన దేవుడవైన నిన్ను, నీవు పంపిన యుసు మసీహ్‌ని గుర్తించగడమే శాశ్వతమైన జీవితము. (యుహన్నా 3:17) అనగా దేవుడు ఒక్కడే. ఆకాశము భూమిలో అనేకులు దేవుళ్ల అనబడతారు. చాలా దేవుళ్లుగా పేర్కొనబడినారు. కాని మా దృష్టిలో దేవుడు ఒక్కడే యున్నాడు. (గ్రంథియో 6, 4:8)

ఇంకా ఇట్లు వ్రాసియున్నది. ప్రపంచమును, దాని వస్తువులన్నిటిని పుట్టించిన ఆకాశము, భూమికి అధినేత అయిన దేవుడు చేతులతో సిద్ధమైన మందిరములలో యుండడు. (ఆమాల్ 17:24)

గౌ॥ శ్రోతలారా! హజ్రత్ యుసు మసీహ్ దైవ ఏకత్వ బోధనకు విరుద్ధముగా ప్రస్తుత క్రైస్తవ మతములో కొనసాగుచున్న అన్యారాధన విశ్వాసము తస్లీస్ (త్రిమూర్తి) ను తరువాత క్రైస్తవులు మొదలు పెట్టినారు. పోలూస్ రసూల్ దీనికి బాధ్యుడు. క్రైస్తవ మతములో అన్యారాధన విశ్వాసమును చేర్చినాడు. కనుక ప్రపంచ ప్రఖ్యాత శాస్త్ర వేత్త ఇస్‌హాఖ్ న్యూటన్ గురించి ఇట్లు అంటుంటారు. వారు మొదట వారసత్వములో లభించిన క్రైస్తవ విశ్వాసములకు కట్టుబడి యుండిరి. కాని తరువాత వారు తమ విశ్వాసమును తెలివి, నిదర్శనముతో పరీక్షించి, వివేకముతో విజ్ఞానముతో పరిశీలించగా తస్లీస్ విశ్వాసము బూటకమని నిరూపితమైనది. దానిని వారు బహిరంగంగా వ్యక్తపరచడం మొదలు పెట్టిరి. అప్పుడు ఇస్‌హాఖ్ న్యూటన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటిలో జశీశ్రీశ్రీవస్త్రవ శీట్ ష్ట్రవ ష్ట్రశీశ్రీఎ ఖఅఎ బఅఎఅజఅఎఎ తీఱఅఠ్‌ఎ నకు ఫెలో గా ఎన్నికైరి. కాని వారు తస్లీస్‌నకు విరుద్ధముగా తమ అభిప్రాయమును ప్రస్థావించడం మొదలు పెట్టినప్పుడు వారు తమ విశ్వాసమును వీడాలని లేదా తమ అభిప్రాయాలను వీడి తాను బద్ధ క్రైస్తవుడనని ప్రమాణము చేయాలని బలవంతము చేయబడిరి. కాని వారు ఫిలోషిప్‌ను వదిలి పెట్టుటకే ప్రాధాన్యతనిచ్చిరి. దాని ఫలితముగా వారికి లభించే భారీ వార్షిక ఉపకార వేతనమును పోగొట్టుకోవలసి వచ్చినది. వాస్తవమేమనగా క్రైస్తవ మత తస్లీస్ విశ్వాసమునకు హజ్రత్ యుసు మసీహ్ దైవ ఏకత్వ బోధనతో ఎలాంటి సంబంధము లేనే లేదు.

బాబా నానక్ దైవ ఏకత్వ బోధన:

ఈ కాలములో బాబా నానక్ గారు కూడ ఇదే దోధనను అందించిరి. గురు గ్రంథ్ సాహెబ్‌లో ఒక చోట ఇట్లు వ్రాసి యున్నది.

اوّل اللہ نور پایا قدرت دے سب بندے　　　اک نور تے سب جگ اُپجیا کون بھلے کون مندے

(గురు గ్రంథ్ సాహెబ్:1349) అనగా దైవుని ఉనికి ప్రథమం. అతని కాంతి, శక్తితోనే మానవులందరున్నారు. ఒకే కాంతితో ప్రపంచమంతా పుట్టినది. కనుక ఒకరిని మంచి, మరొకరిని చెడు అని అనుట సమంజసము కాదు. అందరిని ప్రేమించుటయే దేవున్ని ప్రేమించుట అనబడును.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల ఈ అంశము విభిన్న రకాలుగా ప్రస్తావించబడెను. ఒక చోట అల్లాహ్ తఆలా ఇట్లనెను. اَللّٰہُ نُوۡرُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ (అన్నూర్) అనగా అల్లాహ్‌యే ఆకాశముల, భూమి కాంతి. అనగా ప్రతి చోట ఆ వాహె గురు అల్లాహ్ తఆలా మహిమ గలదు. గురు గ్రంథ్ సాహెబ్‌లో 188వ పుట పూడి ముహల్ల ఐదులో వ్రాసి యున్నదాని అనువాదమిట్లు గలదు. ఎవరైతే తన వాహె గురు అల్లాహ్‌ను ఆరాధించరో వారి జీవితము పనికిరానిది. వారు స్వయముగా మరణింతురు. గురుగ్రంథ్ సాహెబ్‌లో మరో చోట ఇట్లు వ్రాసియున్నది. తనను తాను త్యాగము చేసినప్పుడే దేవుడు భేటి అగును. దీనిని మించిన వివేకవంతమైన విషయము మరేమి యుండును. (పుట 722)

తరువాత గురు గ్రంథ్ సాహెబ్ పుట 9లో ఆసా ముహల్ల ఒకటిలో ఇట్లు వ్రాసి యున్నది. నిజమైన దేవుని నామ ఆకలి నాకు కలుగుతుంది. నా బాధలు, కష్టములన్నియు దేవుని నామ ఆకలితో దూరమగును. ఇంకను ఇట్లనెను.

తనలో గర్వమును నశింపజేయుము. అనంతరం దేవున్ని గుర్తించుము. తద్వారా దేవుని ప్రియులుగా మారుతారు. (గురు గ్రంథ్ సాహెబ్ ఆసా ముహల్లహ్ పుట 377)

పవిత్ర ఖుర్‌ఆన్ కూడ ఈ విషయమునే తెలియజేస్తుంది.

اِنَّ الَّذِیۡنَ یَسۡتَکۡبِرُوۡنَ عَنۡ عِبَادَتِیۡ سَیَدۡخُلُوۡنَ جَہَنَّمَ دٰخِرِیۡنَ (అల్ ముమిన్ :61) అనగా నా ఆరాధన చేయుటకు తమను అతీతులని భావించువారు తప్పక అవమానమునకు గురి అయి నరకములో ప్రవేశింతురు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

جو خاک میں ملے اسے ملتا ہے آشنا　　　اے آزمانے والے یہ نسخہ بھی آزما
چھوڑ و غرور و کبر تقوٰی اسی میں ہے　　　ہو جاؤ خاک مرضیٔ مولیٰ اسی میں ہے

అనగా మట్టిలో కలిసినవానికే ఆ మిత్రుడు లభించును. ఓ పరీక్షించువాడా! ఈ చిట్కాను కూడ పరీక్షించుము. గర్వము, అహంకారమును వీడుము. ఇందులోనే దైవ భీతి గలదు. మట్టి అగుము. ఇందులో దేవుని ప్రీతి గలదు.

దైవ ఏకత్వము - ఇస్లాం:

ఇస్లాం ఎంత గొప్ప రీతిలో అల్లాహ్ తఆలా సంపూర్ణ, స్వచ్ఛమైన దైవ ఏకత్వమును స్పష్టముగా ప్రవేశపెట్టినదో పరిశీలించుటకు ప్రయత్నించుదాం రండి!

పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఒక అతి సంక్షిప్త గొప్ప అధ్యాయము అనగా అల్ ఇఖ్లాస్‌లో ఎంతో స్పష్టముగా దైవ ఏకత్వ బోధన ఇవ్వబడినది. ఇట్లనెను.

قُلۡ ہُوَ اللّٰہُ اَحَدٌ ۚ اَللّٰہُ الصَّمَدُ ۚ لَمۡ یَلِدۡ ۬ۙ وَ لَمۡ یُوۡلَدۡ ۙ وَ لَمۡ یَکُنۡ لَّہٗ کُفُوًا اَحَدٌ

అనగా నీవు ప్రపంచమంతటా ఇట్లు ప్రకటించుము. అల్లాహ్ ఉనికి ఎటువంటిదనగా ఉనికిపరంగా అతడు ఒక్కడే. అతడు దేనికి ఆరంభము కాదు, అంతము కాదు. ఎవరిని పోల్చి లేదు. అతని వలె మరేదియును లేదు. అల్లాహ్‌కు ఎవరి అవసరము లేదు. అందరికి అతని అవసరమున్నది. అల్లాహ్ స్వయంభువు. అతడు ఎవడిని ప్రసవించలేదు. అతడు ప్రసవించబడలేదు. అతనికి ఎన్నడు ఎవ్వడు సమానుడు కాలేదు.

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్లలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పిస్తూ వారికి తారసపడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

అల్లాహ్ తఆలా ఒక్కడు, సాటి లేని వాడనుటకు ఒక అద్భుతమైన నిదర్శనమును పవిత్ర ఖుర్‌ఆన్ ఇట్లు తెలిపెను. لَوْ كَانَ فِيهِمَا آلِهَةٌ إِلَّا اللّٰهُ لَفَسَدَتَا (అన్బియా:23) అనగా ఆకాశము, భూమిలో అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవము యున్నచో రెండు అనగా ఆకాశము, భూమి వ్యవస్థ పరంగా నాశనమై యుండేవి. దేవుళ్లు ఇద్దరు యున్నచో రెండు సమాన చట్టములు ప్రపంచములో నడిచేవి. ఫలితముగా ప్రపంచములోని ఒక భాగము ఒక వైపు పోవును రెండవ భాగము మరో వైపు పోవును. కాని ఇలా లేదు. ప్రపంచమంతటా ఒకే చట్టము కొనసాగుచున్నట్లు కనిపించుచున్నదని విజ్ఞాన శాస్త్రము తెలుపుతుంది. అల్లాహ్ తఆలా స్వయముగా తాను ఒక్కడినే, సాటి లేని వాడనని సాక్ష్యమిచ్చెను. అతడిట్లు తెలిపెను.

شَهِدَ اللّٰهُ أَنَّهُ لَا إِلٰهَ إِلَّا هُوَ وَالْمَلَائِكَةُ وَأُولُو الْعِلْمِ قَائِمًا بِالْقِسْطِ لَا إِلٰهَ إِلَّا هُوَ الْعَزِيزُ الْحَكِيمُ۔

(ఆలె ఇమ్రాన్:19) అనగా అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవము లేదనుటకు అతడే సాక్షి. దేవదూతలు, జ్ఞానధనులు కూడ అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవము లేదను సాక్ష్యమును ఇత్తురు. న్యాయ పరిరక్షకుడు, శక్తిమంతుడు, వివేకవంతుడు తప్ప మరెవడును కాదు.

మరో చోట అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. فَاذْكُرُوا اللّٰهَ كَذِكْرِكُمْ آبَاءَكُمْ أَوْ أَشَدَّ ذِكْرًا (అల్ బఖరహ్:126) మీ పితరులను స్తుతించినట్లే అంత కంటే అధికముగా అల్లాహ్‌ను స్తుతింపుము.

గౌ॥ శ్రోతలారా! అల్లాహ్ తఆలా ఇక్కడ తన ఏకత్వము గురించి ఒక స్వాభావిక బోధన ఇచ్చెను. అనగా ప్రపంచములో ఒక స్వాభిమానము, వివేకి అయిన మానవుడు ఒకరి కంటే ఎక్కువ తండ్రుల వైపు తనను అంకితం చేయుటకు ఇష్ట పడడు. మానవుని ఈ స్వభావిక స్వాభిమానమును ఉద్రేకించుచు ఇట్లు నుడివెను. నీ తండ్రి ఒక్కడేనని నీవు గర్వ పడినట్లే ఒకరి కంటే ఎక్కువ తండ్రులు యుండడం మీకు ప్రకోపము కలిగించునట్లే మీరు కూడ తమను తమ సృష్టికర్త, అధినేత అయిన ఏకైక దేవుని వైపున అంకితము చేసుకొనుము.

దేవుడు ఒక్కడే అని నమ్ముటలో దాగియున్న మరో గొప్ప వివేకమేమనగా ప్రపంచములో స్థిర, నిజమైన శాంతి ఏర్పడి పరస్పర జగడములు, ద్వేషములు ముగిసిపోవును.

ఉదా॥ ఒక కుటుంబములో పిల్లలు పరస్పరం జగడమాడుచు, కొట్టుకుంటున్నప్పుడు తండ్రి అక్కడికి అకస్మాత్తుగా రాగానే వివాదములన్నియు సమసిపోవును. పిల్లలందరు భయపడి మౌనముగా యుందురు. ఇదే విధముగా హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం الْخَلْقُ عِيَالُ اللّٰهِ అభిప్రాయమును వెల్లడించుచు దేవుని సృష్టిని మొత్తం హిందువులైనను, ముస్లిములైనను, బౌద్ధులైనను, సిక్కులైనను క్రైస్తవులైనను తుదకు దేవున్ని నిరాకరించు నాస్తికులైనను అందరు దేవుని కుటుంబమని పేర్కొనిరి. ఇదే విధముగా మానవజాతి మొత్తం ఒకే కుటుంబమునకు చెందినవారని నిర్ణయించి ఎలాంటి హెచ్చు తగ్గుదలను, పేద ధనిక, కుల మతాలకతీతంగా, ఒకరికి ఒకరిపై ప్రాధాన్యతనివ్వకుండా అల్లాహ్ తఆలాను అందరికి తండ్రిగా పేర్కొనిరి. తద్వారా హద్దులు దాటి హింస, క్రూర మార్గమును అవలంభించిన వారిని అల్లాహ్ తఆలా తప్పక శిక్షించునని, క్రూరుని నుండి పీడితునికి హక్కు ఇప్పించును ఫలితముగా ప్రపంచము శాంతి నిలయమగునని హృదయములలో నమ్మకము కలుగును. ఈ వివేకము వల్లనే ఇస్లాం సకల మతాల ప్రజలను ప్రతి ధార్మిక ప్రాథమిక బోధన అనగా దైవ ఏకత్వము వైపు ఆహ్వానించుచు ఇట్లనెను.

قُلْ يَا أَهْلَ الْكِتَابِ تَعَالَوْا إِلَىٰ كَلِمَةٍ سَوَاءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ أَلَّا نَعْبُدَ إِلَّا اللّٰهَ وَلَا نُشْرِكَ بِهِ شَيْئًا وَلَا يَتَّخِذَ بَعْضُنَا بَعْضًا أَرْبَابًا مِنْ دُونِ اللّٰهِ فَإِنْ تَوَلَّوْا فَقُولُوا اشْهَدُوا بِأَنَّا مُسْلِمُونَ۔

(ఆలె ఇమ్రాన్:65) అనగా నీవిట్లనుము. ఓ గ్రంధము పొందిన ప్రజలారా! మనము అల్లాహ్‌ను తప్ప మరెవరిని ఆరాధింపము. దేనిని కూడ అతనికి భాగస్వామిగా జత చేయము. మనలో ఎవ్వడు ఎవడిని అల్లాహ్‌కు తప్ప ప్రభువుగా ఎన్నుకొనడు. ఈ విధముగా మీకును, మాకును సమానముగా వర్తించు కట్టుబాటు చేసికొందుము రండు. వారు కాదన్నచో నీవు ఇట్లనుము. నిశ్చయముగా మేము విశ్వాసులము. మీరు దీనికి సాక్షులు.

ఈ పవిత్ర సూక్తిలో ఎంతో మనోహరమైన పద్ధతిలో మానవ జాతి ఐక్యత కొరకు ఒక కేంద్ర సూత్రమును సూచించెను. అది సమస్త మతాల సంయుక్త బోధన ప్రకారమే యున్నది.

గౌ॥ శ్రోతలారా! నేడు మానవ హృదయములలో దైవ ఏకత్వ లేమితనము వలన పరస్పర సంబంధములు, సోదరభావ బంధుత్వము ఘోరంగా పడిపోయినది. నేడు దైవ ఏకత్వము, మానవజాతి ఐక్యత లేక పోవడం వలన మానవుడు మతము, ధర్మము పేరున వర్గము, పక్షము పేరున పరస్పరం జగడమాడడమే కాక ఒకరు మరొకరి ప్రాణ శత్రువులుగా మారి కూరగాయల వలె కోయబడుచున్నారు. ఈ విధముగా ప్రపంచ శాంతికి ప్రమాదము ఏర్పడుచున్నది. యదార్థమేమనగా దైవ ఏకత్వమును అంగీకరించనిదే మానవ మెదడు చిక్కులు, ఇబ్బందుల నుండి మోక్షము పొందలేదు. దేవుని ఉనికిని ఒప్పుకొననిదే అతని ఆస్థానములో పడనిదే ఎన్నడు నిజమైన శాంతి, ఆత్మ శాంతి ప్రాప్తి కాదు. నేను ఆరంభములో చెప్పినట్లు దైవ ఏకత్వముతో మానవ సమానతలు గట్టిగా ముడిపడియున్నవి.

దీని గురించి శ్రీ కృష్ణ మహరాజ్ ఇట్లనిరి.

అనగా ఓ అర్జునా! విభేదము లేకుండా మానవులందరిని ఒకేలా భావించే మానవుడు, వారి సుఃఖమును తన సుఃఖము, వారి బాధను తన బాధగా భావించువాడు అందరి కంటే గొప్ప జ్ఞానిగా పరిగణించబడును. (భగవత్ గీతా – 6:32)

హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఇలాగే బోధించిరి. لَا يُؤْمِنُ أَحَدُكُمْ حَتَّىٰ يُحِبَّ لِأَخِيهِ مَا يُحِبُّ لِنَفْسِهِ అనగా తన కొరకు కోరినదే తన సోదరుని కొరకు కోరనంత వరకు మీలో ఒక వ్యక్తి విశ్వాసిగా పరిగణించబడలేడు.

గౌ॥ శ్రోతలారా! విచారమేమనగా మనము మన ధర్మముల ప్రియమైన బోధనలను విస్మరించినాము. మన హృదయముల నుండి దైవ ఏకత్వ కాంతి ఆరిపోయినందున పరస్పరం సోదరభావ బంధమును కోల్పోయినాము.

ఈ గాడాంధకార, అతి భయానక కాలములో అల్లాహ్ మానవునికి మానవత్వమును బోధించుటకు, దైవ ఏకత్వ, మానవజాతి సమానత్వ పాఠము నేర్పించుటకు తమ అవతారుడు, సందేశహరుడైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. వారు తమ ఆగమన ఉద్దేశమును తెలుపుచు ఇట్లనిరి. "దేవుడు అతని సృష్టి మధ్య గల బంధములో ఏర్పడిన అంతరమును దూరము చేసి ప్రేమ, వినమ్రత బంధమును మరల స్థాపించుటకు, సత్యమును వ్యక్తపరచి మత యుద్ధములను అంతము చేసి సంధికి పునాది వేయాలని, ప్రపంచము నుండి కనుమరుగైన ధార్మిక సత్యములను వ్యక్తపరచి మానసిక అంధకారముల క్రింద నలిగిన ఆధ్యాత్మిక ఉదాహరణను చూపాలనే ఉద్దేశముతో అల్లాహ్ తఆలా నన్ను పంపెను". (లెక్చర్ ఇస్లాం పుట 34)

మరో చోట వారిట్లనిరి.

"మనమందరము ముస్లిములైనను, హిందువులైనను వందలాది విభేదములున్నను ప్రపంచ సృష్టికర్త, అధినేత అయిన దేవున్ని విశ్వసించుటలో ఏకాభిప్రాయము కలిగియున్నాము. మానవ నామములో కూడ మనము ఒకేలా యున్నాము. అనగా మనమందరము మానవులనబడతాము. ఒకే దేశ నివాసులైనందున మనము పరస్పరం పొరుగవారము. కనుక నిష్కల్మషంగా సదుద్దేశముతో ఒకరు మరొకరి స్నేహితులుగా మారి ధార్మిక, ప్రాపంచిక కష్టములలో పరస్పరం సహకరించు కొనవలెను, ఒకరు మరొకరి అవయవములుగా మారి సహాయము చేయవలెను". (పైఘామె సులహ్)

గౌ॥ శ్రోతలారా! ప్రేమ, అనురాగము, మానవ సహానుభూతిలో లీనమై ఈ బాధాకర పిలుపు వైపు ఎవరు దృష్టి సారించలేదు. ప్రజలు తమ స్వార్థము, రాజకీయ లబ్ధి, బూటకపు నాయకత్వము వలన సన్మార్గమును పొందలేక పోయిరి. దీని ఫలితముగా ద్వేషము, పరస్పర అవమాన బీజనమును వారు నాటిన పంటలను కోయుటకు వారే స్వయముగా అర్హులైరి.

అహ్మదియ్య సంస్థ వ్యవస్థాపకులు అల్లాహ్ తఆలా అనుమతితో మసీహ్ మౌవూద్, దైవ సందేశహరునిగా ప్రకటించుకొని నిజమైన దైవ ఏకత్వము వైపు ప్రపంచమును ఆహ్వానించడం మొదలు పెట్టిరి. అప్పుడు అందరి కంటే ముందు ముస్లిములు, నామ మాత్రపు ఉలమాలు వ్యతిరేకించడం ప్రారంభించిరి. ఈ వ్యతిరేకత పెరిగి పెరిగి తుదకు పాకిస్తాన్‌లో అహ్మదీయులను ముస్లిములేతరులని తీర్మానించుచు ఒక ఆర్డినెన్స్‌ను కూడ జారీ చేసినారు.


**నూరుల్ ఇస్లాం వేళలు**

ప్రతి రోజు ఉ॥ 9:00 నుండి రాత్రి 11:00 వరకు

ప్రతి శుక్రవారము సెలవు

టోల్ ఫ్రీ నెంబర్ : 1800 3010 2131

ఈ టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించుచు జమాఅతే అహ్మదియ్యను గూర్చి వివరములు తెలుసుకోగలరు.

web: www.alislam.org,
www.ahmadiyyamuslimjamaat.in

దీని ప్రకారము అహ్మదీయులు దైవ ఏకత్వ వాక్యము అనగా కలిమా చదవడంపై ఆంక్షలు విధించిరి. తమ మస్జిదులు, గృహములు, దుకాణముల నుండి దైవ ఏకత్వ వాక్యమును మలిపివేసే హీనమైన కార్యక్రమమును ప్రారంభించిరి. అనేక అమాయక అహ్మదీయులు హతమార్చబడిరి. ఈ పరంపర ఇప్పటికి కొనసాగుచున్నది. దైవ ఏకత్వ వాక్యము పేరున వందలాది అహ్మదీయులు కారాగారములో వేయబడిరి. బూటకపు వాజ్యముల పరంపర నేటికి కొనసాగుచున్నది.

ఈ నీచమైన చర్యలను ప్రస్తావించుచు సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"వాస్తవమేమనగా వీరు కలిమాను మలపడం లేదు. వీరు తమ నామ రూపాలను చెరిపివేయుటకు సన్నాహాలు చేయుచున్నారు. వీరి సిరాలు అహ్మదీయుని హృదయము వరకు చేరలేవు. వీరెంత వరకు బాహ్య కలిమాను మలుపుతారో అంతగానే ప్రకాశవంతమైన అక్షరములు అహ్మదీయుల హృదయముపై కలిమా తయ్యిబా వ్రాయబడును. శాశ్వత జీవితము అహ్మదియ్యత్‌నకు లభించును. హృదయముల కలిమపై ప్రపంచ మలిన, దుష్టుల చేతులు పడలేవు, ఎవరు దానిని మలిపే శక్తి కలిగిలేరు".

(ఖుత్బా జుమా 9 నవంబర్ 1984)

అల్లాహ్ తఆలా ఖిలాపత్ సూక్తిలో ఖిలాఫత్ శుభములను ప్రస్తావించిన తరువాత ఫలితమిట్లు వెల్లడించెను. يَعْبُدُونَنِي لَا يُشْرِكُونَ بِي شَيْئًا అనగా వారు నన్ను మాత్రమే ఆరాధింతురు. నాతో సమానముగా ఎవ్వరిని చేర్చరు. అనగా ఖిలాఫత్‌నకు దైవ ఏకత్వముతో గట్టి, తెగని సంబంధము యుండును.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"మీ ఐక్యత ఖిలాఫత్‌పై ఆధారపడియున్నది. ఒకే సమాజమును సిద్ధము చేయు కార్యము అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించబడినదని గుర్తుంచుకొనుము. నేను ఈ మస్జిద్‌లో అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి ప్రకటించుచున్నాను ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిస సమాజమును ఒకే సాంప్రదాయముగా చేయు కార్యమును ఈ కాలములో అల్లాహ్ తఆలా అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించెను. దీని నుండి తన బంధమును తెంచుకున్న వ్యక్తి ఒకే సమాజము నుండి తన బంధమును తెంచుకొనును. దీనిని గట్టిగా పట్టుకొనుము. ఇందులో ఎలాంటి ప్రమాదము లేదు. ఈ విశ్వసనీయతలో దేవునితో మీ విశ్వసనీయత గలదు. హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో విశ్వసనీయత గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో విశ్వసనీయత గలదు. ఎందుకనగా వర్తమాన ఖలీఫా తన ఉనికి పరంగా ఎలాంటి స్థాయి కలిగి లేదు. ... కాని అతడు ఏ స్థాయిలో నియమించబడెనో అల్లాహ్ తఆలా ఆ స్థాయి పట్ల స్వాభిమానము కలిగియున్నాడని అతనికి తెలుసు. ఈ అంశమును అర్థము చేసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక పారసీక పంక్తి వాఙ్మనము మరింత లభించును. దాని అనువాదమిట్లు గలదు.

అనగా ఓ అవివేకి నీవే ఏ శాఖపై కత్తితో దాడి చేయుచున్నావో అది ఫలములు గల నా శాఖ. తోట మాలి దానిని భరించలేదు.

ఖిలాఫతె అహ్మదియ్య ఫలములు గల శాఖ. దైవ ఏకత్వ ఫలములు కల్పించుటకు అల్లాహ్ తఆలా దానిని ప్రపంచములో మరల సశ్యశ్యామలు చేసి స్థాపించెను. దానిపై దురుద్దేశముతో, అపోహతో మీరు దాడి చేసినచో తమను తాము నాశనం చేసుకొందురు. ఎందుకనగా దీని వెనుక నిలబడి యున్న దేవుడు ప్రపంచములో ఇస్లాం అను ఏకైక ధర్మము మిగిలేంత వరకు, దైవ ఏకత్వము ప్రపంచమంతటా వ్యాపించి, ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి శాశ్వత ప్రవక్తగా విశ్వవ్యాప్తముగా స్వీకరించబడేంత వరకు ప్రపంచము నుండి ఖిలాఫత్‌ను అంతమొందించు విషయమును ఎన్నడు భరించలేదు. అల్లాహ్ ఇలాగే చేయుగాక"!

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"శాంతిని ప్రసాదించువాడు, తన విశిష్టతలు, ఏకత్వముపై నిదర్శనములను స్థాపించువాడు దేవుడే. నిజమైన దేవున్ని విశ్వసించే వ్యక్తి ఏ సమావేశములో కూడ సిగ్గుపడాల్సిన అవసరం లేదనుటకు ఇదొక సంజ్ఞ. దేవుని ముందు కూడ సిగ్గుడడు. ఎందుకనగా అతని వద్ద అద్భుతమైన నిదర్శనములుండును. కాని కృత్రిమ దేవున్ని విశ్వసించేవాడు ఆపదలో చిక్కుకొనును. అవమానపడ కూడదని, నిరూపితమైన పొరపాట్లను గుప్తముగా యుంచుకొనుటకు అతడు నిదర్శములను ప్రస్తావించే బదులు ప్రతి అవివేకమైన విషయమును రహస్యములో చేర్చును".

(ఇస్లామి ఉసూల్‌కి ఫిలాసఫి, రూహాని ఖజాయిన్ సంపుటి 10 పుట 375)

ఈ పంక్తిని వినిపించుచు సయ్యద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

"ఈ శాంతిని ప్రసాదించు దేవునిపై గట్టి విశ్వాసమున్నచో ప్రతి వ్యతిరేకునికి పోటీగా ధైర్యము కలుగును. ... విశ్వాసాన్ని చూడదలచినచో నేడు అహ్మదీయులలో చూడుము. (దైవ ఏకత్వ) కలిమను తన యద నుండి జారనివ్వడు. ఇప్పుడు కారాగారములను నింపివేసినారు. స్త్రీ, పురుషులు, పిల్లలు విశ్వాసము కొరకు తమ ప్రాణముల బహుమానము సమర్పించినారు. ఎందుకనగా అల్లాహ్ తఆలా వారికీ ప్రపంచములో మనశ్శాంతి ప్రసాదించెను. తన వాగ్దానము మేరకు ఎల్లప్పుడు భయ స్థితి నుండి శాంతిలో మారే దృశ్యములను చూపించినాడు. ఏ దేవుడు ఈ ప్రపంచములో తన వాగ్దానమును పూర్తి చేసినాడో ఆ దేవుడు పరలోకములో కూడ తన వాగ్దానములను పూర్తి చేయునను విషయము వారి విశ్వాసమును మరింత దృఢపరచెను.

చివరలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక ప్రకటనను వినిపించి నా ఉపన్యాసమును ముగింతును. వారిట్లు ఉపదేశించిరి.

"మా దేవుడే మా స్వర్గము. మా గొప్ప అభిరుచులు మా దేవునిలోనే గలవు. ఎందుకనగా మేము అతన్ని చూచినాము. ప్రతి అందమును అతనిలో పొందినాము. ప్రాణమివ్వవలసి వచ్చినను ఈ నిధి తీసుకోదగినది. సర్వమును కోల్పోవలసివచ్చినను ఈ వజ్రము కొనదగినది.

ఓ దౌర్భాగ్యులారా! ఈ చెలిమ వైపు పరుగెత్తుము. అతడు మీ దాహమును తీర్చును. మిమ్ములను రక్షించు చెలిమ ఇదే. నేనేమి చేయుదును, ఎలా ఈ శుభవార్తను హృదయములలో నాటెదను. ప్రజలు వినుటకు ఏ దప్పుతో నేను వీధులలో ప్రకటించగలను. వినుటకు ప్రజల చెవులు తెరుచుకునేందుకు ఏ ఔషధముతో చికిత్స చేయుదును. మీరు దేవుని వారైనచో దేవుడు మీ వాడే అని మీరు నమ్మగలరు".

(కష్తి నూహ్ పుట 19,20)

ప్రపంచములో శాంతి, సంతృప్తి ఏర్పడుటకు ఈ కాలపు అవతారుని ఈ హృదయపూర్వక పిలుపును వినే అనుగ్రహము ప్రపంచానికి అల్లాహ్ తఆలా కల్పించుగాక! ఆమీన్.


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 3. Thursday, 30 AUG 2018 Issue No. 35**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు.

**" నబీయోంక సర్దార్ " పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

## మహిళలతో సత్ప్రవర్తనగా వ్యవహరించుట:-

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళల విషయంలో సత్ప్రవర్తన పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చేవారు. ప్రపంచములో ప్రప్రథమముగా వారే స్త్రీలకు వారసత్వపు హక్కును కల్పించిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌లో బాల బాలికలకు వారి తల్లిదండ్రుల ఆస్తిలో వారసత్వ హక్కు కల్పించబడెను. అటులనే తల్లులకు కుమారుల, భార్యలకు భర్తల ఆస్తిలో వారసత్వ హక్కు కల్పించెను. కొన్ని సందర్భాలలో సోదరీమణులను వారి సోదరుల ఆస్తిలో వారసత్వమునకు అర్హురాలుగా చేయనైనది. ఇస్లాం కంటే ముందు ప్రపంచములోని ఏ ధర్మము కూడ ఇటువంటి హక్కులను పేర్కొనలేదు. స్త్రీని తన ధనముకు శాశ్వత యజమానురాలిగా వారు (స) నిర్ణయించిరి. భర్తకు తన భార్య ఆస్థిలో జోక్యము చేసుకునే హక్కులేదు. తన ధనమును వవిశ్రీననియోగించుకునే అధికారము స్త్రీకి గలదు. మారు మహిళల సత్ప్రవర్తన విషయములో ఎంతో ముందున్నందున ఈ విషయమునకు అలవాటు పడని అరబ్బులు దీనిని చూసి అపోహకు గురయ్యేవారు. హజ్రత్ ఉమర్ (రజి) ఉల్లేఖనం ప్రకారము నా భార్య కొన్ని సందర్భాలలో నా విషయములలో తల దూర్చినందుకు నేను కోపగించుకునే వాడిని. పురుషుల కార్యములలో స్త్రీలు తమ అభిప్రాయమును తెలుపే హక్కును అరబ్బులు ఎన్నడు ఆమోదించలేదని హెచ్చరించేవాడిని. అప్పుడు నా భార్య ఇట్లనెను. మీరెంత? మీ స్థాయి ఎంత? ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సతీమణులే వారికి సలహాలు ఇస్తున్నారు. వారిని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లమే వారించనప్పుడు మీరెందుకు నన్ను వారించుచున్నారని ప్రశ్నించెను. అందుకు సమాధానముగా నేను నా భార్యతో హజ్రత్ ఆయిషా (రజి) రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు చాలా ఇష్టమైనవారు. వారిని ఉదహరించకుము. ఇక నీ కుమార్తే విషయమునకు వచ్చినచో ఒక వేళ అలా వ్యవహరించినచో ఏదో ఒక రోజు అధిక ప్రసంగం వలన శిక్ష అనుభవించక తప్పదని అన్నాను. ఒకసారి ఏదో ఒక విషయములో అసంతృప్తికి గురై రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని రోజులు సతీమణుల నుండి దూరముగా బయట గడుపుటకు నిర్ణయించుకొనిరి. నానీ విషయము తెలియగానే నేను అన్నట్లే జరిగినది కదా అని మరోసారి నా భార్యతో అన్నాను. వెంటనే నేను నా కుమార్తే హఫ్సా(రజి) ఇంటికి వెళ్ళినప్పుడు ఆమే ఏడ్చుచుండెను. ఆ దృశ్యంను చూసి హఫ్సా ఏమైనది?, రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నీకు విడాకులు ఇచ్చారా? అని ప్రశ్నించితిని. అందుకు హజ్రత్ హఫ్సా (రజి) ఆ విషయం నాకు తెలియదు కాని, కాని ఏదో ఒక కారణం వలన కొన్ని రోజుల వరకు మీ గృహాని రానని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించుకొనిరి అని సమాధానమిచ్చినది. అందుకు నేను నీవు హజ్రత్ ఆయిషా (రజి) వలే వ్యవహరించకుమని నీకు ముందే చెప్పాను కదా? అని మందలించాను. హజ్రత్ ఆయిషా (రజి) రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు చాలా ఇష్టమైనవారు. నేను భయపడిన ట్లుగానే నీవు ఆపదలో చిక్కుకున్నావు కదా అని విచారము వ్యక్తం చేస్తూ నేను వెంటనే రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకుంటిని. ఆ సమయంలో హుజూర్ (స) అపక్రమములో ఉన్న చాపపై పడుకొని ఉండిరి. వారి శరీరముపై చొక్కా లేకుండెను. అందువలన వారి చాతి, నడుముపై పడిన చాప గీతలు కనిపించసాగెను. నేను వారి వద్ద కూర్చోని ఇట్లంటిని. ఓ రసూలుల్లాహ్ ! అల్లాహ్ శుభములకు ఈ ఖైసర్, కిస్రా ఎలా అర్హులైనారు?. వారు ఎంతో సుఖముగా జీవించుచున్నారు. కాని అల్లాహ్ ప్రవక్త ఈ బాధలు అనుభవించుచున్నారు. అందుకు రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు సమాధానమిచ్చిరి. ఓ ఉమర్ ఇది సముచితం కాదు. అలాంటి జీవితం దైవ ప్రవక్తలు గడపరు. ఇది ప్రాపంచిక రాజుల ఆర్భాటము. ఆ తరువాత నేను నా సతీమణి, కుమార్తేతో జరిగిన పూర్తి వృత్తాంతమును వినిపించితిని. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం నా మాటలు విని నవ్వుచూ ఇట్లనిరి. నేను నా భార్యలకు విడాకులు ఇచ్చిన విషయము వాస్తవము కాదు. నేను కేవలం ఒక ఔచిత్యము వలన కొన్ని రోజులు ఇంటి నుండి బయట వుండుటకు నిర్ణయించుకొంటిని.

(బుఖారి కితాబున్నికాహ్ బాబ్ మౌఇజతుర్రజుల్ అన్బతహు లిహాలి జౌజిహా).

వారు (స) మహిళల మనోభావాల పట్ల ఎంత శ్రద్ధ కలిగి ఉండే వారనగా ఒకసారి ప్రార్థనలో ఒక బాలుడు విలపిస్తున్న శబ్దము వచ్చినప్పుడు నమాజ్‌ను త్వర త్వరగా చదివించి పూర్తి చేసి ఇట్లనిరి. ఒక బాలుడు విలపించినప్పుడు అతని తల్లికి ఎంతో బాధ కల్గుతుందని భావించి తల్లి తన బిడ్డను ఓదార్చుటకు నేను ప్రార్థన త్వరగా ముగించితిని అని తెల్పిరి. (బుఖారి కితాబుస్సలాత్ బాబ్ మన్ అఖ్ఫస్సలాతు ఇన్ద బాయిస్సబియ్యి)

వారు (స) ప్రయాణిస్తున్న సమయంలో స్త్రీలు ఒకవేళ వారి వెంట ఉన్నచో ఒంటెలను నెమ్మదిగా నడిపించవలెనని పదే పదే తెలుపెవారు. ఒకసారి ఒంటలను వెగంగా పరుగెత్తించగా మీరు ఏమి చేస్తున్నారు, మన వెంట స్త్రీలు ఉన్నారు, వారు అద్దము వంటి వారని నచ్చజెప్పిరి.

## 124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz